ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
మంగళవారం 02 సెప్టెంబర్ 2025 పేజీలు : 12



ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

# ప్రజా సమస్యలపై శాశ్వత పరిష్కారం చూపాలి



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 1, (ప్రజా జ్యోతి)**

ప్రజా సమస్యల పట్ల బాధ్యతా యుతంగా వ్యవహరిస్తూ వచ్చి న ప్రతి ఒక్క ఫిర్యాదును స్వీక రిస్తూ ప్రజా సమస్యలకు శాశ్వ త పరిష్కారం లభించే దిశగా కృషి చేయాలని జిల్లా ఎస్పీ అ ఖిల్ మహాజన్ తెలిపారు. సో మవారం స్థానిక పోలీసు ము ఖ్య కార్యాలయం లో గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించిన జి ల్లా ఎస్పీ కి, జిల్లా నలుమూల ల నుండి ఫిర్యాదుదారులు పె ద్ద ఎత్తున తరలివచ్చి నేరుగా పోలీసు ముఖ్య అధికారికి త మ సమస్యలను విన్న వించు కున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సంబంధిత పోలీసు...మిగతా 2లో

- ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలి
- పోలీసు ముఖ్య కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ
- జిల్లా నలుమూలల నుండి 23 ఫిర్యాదులు
- నేరుగా జిల్లా ఎస్పీ కి సమర్పించిన బాధితులు
- ఫోన్ ద్వారా సంబంధిత అధి కారులకు ప్రజా సమస్యలపై ఆదేశాలు జారి

# రైతులకు యూరియా కొరత లేదు

## కలెక్టర్ అభిలాష అభినవ్.

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 1 ,( ప్రజాజ్యోతి ).**

జిల్లాలో రైతులకు యూరియా ఎరువుల కొరత లేదని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్పష్టం చేశారు.రైతులు ఆందోళన



చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. జిల్లాలో అవసరమైనంత మోతాదులో యూరియా నిల్వలు ఉన్నాయని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఎరువుల దుకాణాలను ఉదయం 8 గంటలకు తెరిపిస్తున్నామని చెప్పారు. రైతులు ఒకేసారి గుంపులుగా దుకాణాలకు వెళ్లకుండా విడతల వారీగా వెళ్లి అవసరమైనంత మేరకు మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు. యూరియా కొరతపై అసత్య ప్రచారాలను రైతులు నమ్మవద్దని, జిల్లాలోని ప్రతి రైతు అవసరానికి తగ్గట్టుగానే యూరియా అందించడానికి చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ఎరువుల సరఫరా పర్యవేక్షణకు వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం కట్టుదిట్టంగా పర్యవేక్షిస్తున్నారని కలెక్టర్ తెలిపారు.

# ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో వరద పరిస్థితిపై సమీక్షించిన సీఎం

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 1,( ప్రజా జ్యోతి)**



భారీ వర్షాలు / వరద పరిస్థితి" పై సోమవారం ముఖ్యమంత్రి సంబధిత మంత్రులతో కలిసి సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ లో సమీక్షించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ రా జర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్ లు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

## ..జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 1 ప్రజా జ్యోతి:**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులు సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల ..మిగతా 2లో



# ఖైరతాబాద్ గణనాథునికి ఎమ్మెల్యే పాయల్ శంకర్ పూజలు




2 లో..

# ఖైరతాబాద్ గణనాథునికి ఎ మ్మెల్యే పాయల్ శంకర్ పూజ లు

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 1, (ప్రజా జ్యోతి)**

గణేష్ నవరాత్రి ఉత్సవాల లో బాగంగా రాష్ట్రంలోనే ఎత్తైన ఖై రతాబాద్ గణనాథునికి ఆది లాబాద్ జిల్లా బీజేపీ ఎమ్మెల్యే లు ప్రత్యేక పూజలు చేశారు. వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సోమవారం భారీ గణనాథున్ని ఎమ్మెల్యే లు పా యల్ శంకర్, హరీష్ బాబు రా మారావు పటేల్, ధన్పాల్ సూ ర్యనారాయణ దర్శించుకుని ప్ర త్యేక పూజలు చేశారు. ఈ సం దర్భంగా మండప నిర్వాహకు లు ఎమ్మెల్యేలను శాలువా మె మోంటోలతో ఘనంగా సత్క రించారు. వినాయక నవరాత్రి



ఉత్సవాలకు ఖైరతాబాద్ గణ నాథుడు దేశంలోనే ప్రత్యేకఆక ర్షణగా నిలవడం మన హిందూ ధర్మ సంస్కృతికి నిదర్శనమని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అ న్నారు. ప్రతి ఒక్కరూ నవరాత్రి ఉత్సవాలను శాంతి యుతం గా, ఆనందోత్సవల మధ్య జ రుపుకోవాలని పిలుపునిచ్చా రు. యువత హిందూ ధర్మ పరి రక్షణకై ఇలాంటి హైందవ ధర్మ కార్యక్రమాలను నిర్వహించ డంలో ముందుకు రావాలన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**కలెక్టర్ అభిలాష అభినవ్.**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 1 ( ప్రజాజ్యోతి ).**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్వయంగా పాల్గొని, ప్రజల ఫిర్యాదులను స్వీకరించారు.ప్రతి ప్రజావాణి దరఖాస్తును పరిశీలించి తక్షణమే పరిష్కరించాలన్నారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించాలి అని కలెక్టర్ ఆదేశించారు.
ప్రజావాణి అనంతరం కలెక్టర్ సమీక్షిస్తూ, అధికారులు వరద సమయంలో తీసుకున్న తగు చర్యలను ప్రశంసిస్తూ, ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అదనంగా, వరద నష్ట నివేదికలు సిద్ధం చేయడం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచడం, ప్రధానమంత్రి ఆవాస్ యోజనకు సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక సర్వేను త్వరితగతిన పూర్తి చేయడం, వనమహోత్సవంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేయడం, ప్రభుత్వ బడులను ఎప్పటికప్పుడు పరిశీలించి తక్షణ చర్యలు ఈ ప్రజావాణి లో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి)

భవన సమావేశం మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మంచిర్యాల పట్టణంలోని 5వ వార్డు సాయి కుంట కాలనీవాసులు తమ కాలనీలో కోతుల బెడద అధికంగా ఉందని, పరిష్కరించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. నస్పూర్ మండలం తీగల్పహాడ్ గ్రామానికి చెందిన మండ రాయమల్లు, మండ శ్రీనివాస్ లు తాము నివసిస్తున్న ఇంటికి సంబంధించి అసెస్మెంట్ రికార్డులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. భీమారం మండలం అంకుసాపూర్ గ్రామానికి చెందిన కామెర లక్ష్మి తాను గతంలో సదరం సర్టిఫికెట్ కొరకు దరఖాస్తు చేసుకోగా 50 శాతంతో ధ్రువపత్రం మంజూరు చేసినందున దివ్యాంగ పింఛన్ రాలేదని, పింఛన్ రిజెక్ట్ అయిన వివరాలను తొలగించి భర్త మరణించినందున తనకు వితంతు పింఛన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మందమర్రి మండలం పొన్నారం గ్రామానికి చెందిన పుప్పాల సంతోష్ గతంలో తన నాయనమ్మ పట్టాదారుల నుండి సాదా బైనమా ద్వారా భూమి కొనుగోలు చేసిందని, ఇట్టి భూమికి సంబంధించి తమకు పట్టా పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి మండలం అంకుశం గ్రామానికి చెందిన పిట్టల సునంద తాను వ్యవసాయ కూలీగా పనిచేసుకుంటూ జీవిస్తున్నానని, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు జాబితాలో తన పేరు ఉందని, కానీ తాను ఏ విధమైన లబ్ధి పొందలేదని, తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణం గ్రౌండ్ బస్తీకి చెందిన కుక్కల అనసూయ తాను తన తల్లితో కలిసి ఉంటున్నానని, ప్రభుత్వ పథకాలలో కంప్యూటర్, కుట్టు మిషన్ ఇతర రంగాలలో శిక్షణ పొందానని, తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. చెన్నూరు మండలం సుద్దాల గ్రామానికి చెందిన రామగిరి కిష్టయ్య ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో తన పేరు వచ్చిందని, కానీ ఇల్లు మంజూరు కాలేదని, అనాధ అయిన తనకు ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండలం శ్రీపతి నగర్ కు చెందిన సముద్రాల సుజాత దివ్యాంగురాలిని అయిన తనకు దివ్యాంగ పింఛన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జైపూర్ మండలం ఇందారం గ్రామానికి చెందిన దగ్గుల వేణు తమ భూమిని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ కు బొగ్గు రవాణా చేసేందుకు రైల్వే ట్రాక్ నిర్మాణం కొరకు తీసుకోవడం జరిగిందని, ఈ సందర్భంలో ఉపాధి కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, జీవన ఆధారమైన భూమిని కోల్పోయిన తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. దళిత సంఘాల ప్రతినిధులు బొజ్జ శరత్, నక్క శ్రీనివాస్, తీగల శ్రీనివాస్ లు జిల్లాలో దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టి, ఆత్మ గౌరవాన్ని కాపాడడం కొరకు ఎస్.సి., ఎస్.టి. మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత పాల్గొన్నారు.

# గొప్ప ఆలోచనతో కట్టిందే కాళేశ్వర ప్రాజెక్టు

## – బడికల శ్రావణ్, బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు

**చెన్నూరు సెప్టెంబర్ 01(ప్రజాజ్యోతి)**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ ప్రజా సంక్షేమం కోరి ప్రజలకు తాగునీరు, సాగునీరు అందించాలనే గొప్ప సంకల్పంతో ఏర్పాటు చేసిందే కాలేశ్వర ప్రాజెక్టు అని బిఆర్ఎస్వి మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బడికల శ్రావణ్ అన్నారు. సోమవారం రోజున సరస్వతి బ్యారేజ్ ఆవరణలో కాలేశ్వర జలాలతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి కార్యకర్తలతో కలిసి ఆయన అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రావణ్ మాట్లాడుతూ, కాలేశ్వర ప్రాజెక్టు జలాలతో యావత్ రాష్ట్రంలోని సుమారు లక్ష ఎకరాలకు సాగునీరు అందించిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందని, త్రాగునీరు అందుబాటులో లేక ఫ్లోరైడ్ సమస్యలతో బాధపడుతున్న నల్గొండ జిల్లా వంటి ప్రాంతాలకు త్రాగునీరు అందించి కెసిఆర్ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేశారని, అలాంటి గొప్ప కాలేశ్వర ప్రాజెక్టు మీద అవాకులు చివాకులు అబద్ధపు ప్రచారాలు చేస్తూ తెలంగాణ ప్రజలకు మాయ మాటలు చెబుతూ బీఆర్ఎస్ పార్టీని బద్నాం చేసేందుకు రేవంత్ సర్కార్ కుట్రలు పన్నుతోందని, ఇప్పటికైనా రేవంత్ సర్కార్ అబద్ధపు ప్రచారాలు మానుకొని తెలంగాణ ప్రజలకు కాళేశ్వర ప్రాజెక్టు ద్వారా త్రాగునీరు, సాగునీరు అందించాలని శ్రావణ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ చెన్నూరు పట్టణ అధ్యక్షుడు ఎండి నయాబ్, సీనియర్ నాయకులు ఆసంపల్లి సంపత్, సుందరసాల మాజీ సర్పంచ్ రాజమల్లు, ప్రశాంత్ రెడ్డి, రాజకుమార్, బాపు నాయక్, రమేష్, అజయ్, ప్రసాద్, మల్లేష్, కొప్పుల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలపై శాశ్వత పరిష్కారం చూపాలి

(మొదటి పేజీ తరువాయి)

అధి కారులకు ఫోన్ ద్వారా ఆదేశా లిచ్చి ప్రజా సమస్యలనకు సి బ్బందిని కేటాయించి త్వరితగ తిన సమస్యల పరిష్కరించే దిశగా కృషి చేయాలని సూచిం చారు. ప్రజా సమస్యలను వి న్నవించిన ఫిర్యాదులలో భూ సమస్యలు, ఫోర్జరీ సమస్యలు, కుటుంబ కలహాల సమస్యలు, భార్యాభర్తల మధ్య గొడవ, తండ్రి కొడుకులు సమస్యలు, కేసుల పురోగతి, కేసుల దర్యా ప్తు తదుపరి వాటిపై సమస్యల ను జిల్లా పోలీసు ముఖ్య అధి కారికి నేరుగా ఫిర్యాదులను అందించి సమస్యలను విన్న వించుకున్నారు. సోమవారం దాదాపు 23 మంది బాధితులు ఫిర్యాదుదారులు జిల్లా నలు మూలల నుండి తమ సమస్య లను తెలియజేశారు. సుదూర ప్రాంతాల వారు జిల్లా ఎస్పీకి నేరుగా సమాచారం అందించా లనుకునే వారు నేరుగా వాట్స్ అప్ ద్వారా తమ సందేశాన్ని 8712659973 నెంబర్ కు తె



లియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు గో ప్యంగా ఉంచబడతాయని తె లిపారు. ప్రజా ఫిర్యాదుల కా ర్యక్రమంలో సిసి కొండరాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధి కారిని జైస్వాల్ కవిత, సిబ్బంది వామన్ పాల్గొ న్నారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

## జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ జానకి షర్మిల

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 1 ,( ప్రజాజ్యోతి ).**



సోమవారం జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నందు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి నిర్మల్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి వెంటనే పిర్యాదు దారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతు ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని అన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందని ఎస్పీ సూచించారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో అని ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని తెలియచేశారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా వారి సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.గ్రీవెన్స్ డేలో వచ్చిన ప్రతి ఫిర్యాదు పైన సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేసి, ఫాలోఅప్ చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా పర్యవేక్షణ చేస్తామని ఎస్పీ హామీ ఇచ్చారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పారదర్శక విధానంలో చర్యలు తీసుకోవడమే మా ప్రధాన లక్ష్యం అని ఆమె పేర్కొన్నారు.

# శాస్త్రోక్తంగా చండీయాగం

## వేదమంత్రాలతో మారుమోగిన బ్రాహ్మణ సంఘ భవనం

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 1 ,( ప్రజాజ్యోతి ).**




నిర్మల్ జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణ సంఘ భవనంలో వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఘనంగా చండీయాగాన్ని నిర్వహించారు ఈ యాగానికి పెద్ద సంఖ్యలో బ్రాహ్మణులు హాజరై వినాయకుని చండీ అమ్మవారి అనుగ్రహాన్ని పొందారు ఈ యాగం నిర్మల్ కు చెందిన శ్రీ విద్యపూర్ణ దీక్షాపరులు ,చండీ ఉపాసకులు అయిన గాడిచర్ల గౌతమ్ శాస్త్రి గాడిచర్ల రవిచంద్ర శాస్త్రిలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చండీయాగం అత్యంత విశేషమైనదని ,శక్తివంతమైనదని తెలిపారు ఈ యాగం ద్వారా మనలో ఉన్న దుష్ట పీడలన్నీ తొలగిపోయి మనకు మంచిని కలిగిస్తుందని తెలిపారు. కావున ఈ చండీయాగం ద్వారా సమాజంలో మంచిని తీసుకురావడమే ప్రధాన ఉద్దేశం అని వారు సూచించారు. పురాణం వచనం ప్రకారం చండీయాగాన్ని స్వయంగా చేయించుకోలేకపోయినా, చండీయాగాన్ని చూసినా, హెూమ విభూతిని నుదుటన ధరించినా విశేషమైన ఫలం లభిస్తుందని వారు తెలియచేశారు. ఈకార్యక్రమంలో బ్రాహ్మణ యువజన విభాగ సభ్యులు ,బ్రాహ్మణ సంఘ సభ్యులు ,మహిళామణులు పాల్గొన్నారు.

# దిలావర్పూర్ కర్ర గణేష్ సందర్శించిన ఏఎస్పీ రాజేష్ మీనా కమిటీ సన్మానం

**ఖానాపూర్ రూరల్ సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి )**

ఖానాపూర్ మండలంలోని దిలావర్పూర్ గ్రామంలో కాలుష్య నివారణ మేరకు ప్రతి ఏటా నిలిపే శాశ్వత కర్ర గణేశుని మండపాన్ని నిర్మల్ జిల్లా ఎఎస్పీ రాజేష్ మీనా ఖానాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ అజయ్ కుమార్ ఎస్సై రాహుల్ గైక్వాడ్ లు సోమవారం సందర్శించారు ఈ సందర్భంగా కమిటీ ప్రత్యేక పూజలు నిర్వహించి పోలీసులను శాలువాతో సత్కరించారు భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జనం నిర్వహించాలని ఏఎస్పీ ఆదేశించారు ఈ సందర్భంగా గ్రామ పెద్దలు కిషన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామం సంక్షేమంగా ఉండాలని కమిటీ ఆధ్వర్యంలో గ్రామస్తులంతా నిర్ణయించి ఇంటికో టేకు కలప చొప్పున సేకరించి కలపతో ప్రత్యేకంగా గణేష్ ని నిర్మల్ జిల్లా కేంద్రంలో తయారు చేయించామన్నారు ప్రత్యేక మట్టి గణపతిని పక్కన నిలిపి నిత్య పూజలు కర్ర గణేశుని తో పాటు మట్టి గణపతి కూడా జరిపించి నిమజ్జనం మట్టి గణపతిని గోదావరిలో వదులుతామని తిరిగి శాశ్వత కర్ర గణేష్ ని గోదారి నీళ్లతో అభిషేకం చేసి స్థానిక హనుమాన్ మందిరంలో భద్రపరిచి ఉంచుతామన్నారు కర్ర గణేష్ విగ్రహ ప్రతిష్టాపన అనంతరం ప్రతిఏటా గ్రామం ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వెలుగులుతోందని కిషన్ రెడ్డి తో పాటు గ్రామస్తులు గంగాధర్ తదితరులు తెలిపారు ఈ కార్యక్రమంలో లక్ష్మీ పతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు నిర్మల్ జిల్లాలోని అత్యంత ప్రాదన్యతో వేలాదిమంది భక్తులచే చూడబడుతున్న నిర్మల్ జిల్లా బైంసా ప్రాంతంలోని పాలజ్ కర్ర గణేష్ ఉండగా ఖానాపూర్ మండలంలో దిలాపూర్ లో సైతం గత ఐదు సంవత్సరాలు క్రితం ఏర్పాటు చేయడం జరిగింది



# బీసీలకు 42 శాతం బిల్లు ఆమోదం హర్షించదగ్గ విషయం

## బిజెపి కాంగ్రెస్ మండల అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి బోడికే సాయన్న

**లోకేశ్వరం సెప్టెంబర్ 1 (ప్రజాజ్యోతి)**



రాష్ట్ర ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికలలో కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభలో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ ఇస్తామన్నా మాటకు కట్టుబడి అసెంబ్లీలో కాప్ ఎత్తివేస్తూ 42% బి సి బిల్లును ఆమోదించడం ఆ బిల్లుకు బిజెపి సంపూర్ణ మద్దతు ఇవ్వడం హర్షించదగ్గ విషయమని లోకేశ్వరం కాంగ్రెస్ బిజెపి మండల అధ్యక్షులు బొడికె సాయన్న సుదర్శన్ రెడ్డిలు సంయుక్త ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా వారు ప్రజా జ్యోతి ప్రతినిధితో మాట్లాడుతూ చట్టపరంగా రాష్ట్రంలో బీసీల జనాభా అధికంగా ఉన్నందున బీసీలకు తగిన రీతిలో న్యాయం చేయాలని రాజకీయపరంగా వారికి సమచిత స్థానం కల్పించాలని బిజెపి ఎమ్మెల్యేల పోరాటం అద్భుతమని ఎమ్మెల్యే రామారావు పటేల్ గారికి మండల అధ్యక్షులు సాయన్న కృతజ్ఞత తెలిపారు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న రాష్ట్ర ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డి ముధోల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నారాయణరావు పటేల్ గారికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కృతజ్ఞతలు తెలిపారు.

# నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**లోకేశ్వరం సెప్టెంబర్ 1( ప్రజా జ్యోతి )**



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని బిజెపి మండల అధ్యక్షుడు బొడికే సాయన్న అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధిక వర్షాలతో రైతంగం చిన్నబిన్నం కావడం మేకాక పంటలు పూర్తిగా దెబ్బతిన్నవని రోడ్లు వంతెనలు పూర్తిగా తెగిపోవడం జరిగిందని అట్టి నష్టంపై త్వరలోనే సర్వే జరిపి సాధ్యమైనంత వరకు తొందరగా నష్టపరిహారం అదే విధంగా ఈ ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కృతజ్ఞతా భావంతో కోరారు.

## నవరాత్రుల సందర్భంగా మెట్పల్లి ఖానాపూర్ మీదుగా ప్రత్యేక బస్సు యాత్ర

**ఖానాపూర్ సెప్టెంబర్ 1( ప్రజా జ్యోతి )**



విఘ్నానలు తొలగించే విఘ్నేశ్వరుని (గణేష్ )నవరాత్రుల సందర్భంగా ప్రత్యేకంగా ఒక రోజు బస్సు యాత్రను ఏర్పాటు చేస్తున్నట్లు మెట్పల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ టి.దేవరాజ్ తెలిపారు ఈనెల 3న ఉదయం 6 గంటలకు మెట్పల్లి బస్టాండ్ నుండి ఖానాపూర్ మీదుగా నిర్మల్ జిల్లాలోని పుణ్యక్షేత్రాలు ఒక్కరోజు ప్రత్యేక యాత్రను ఏర్పాటు చేస్తున్నామని దీన్ని భక్త ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు సూపర్ లగ్జరీ బస్సు ఉదయం 6 గంటలకు మెట్పల్లి నుండి ఖానాపూర్ బస్టాండ్ ఉదయం 7 గంటలకు బయలుదేరుతుందని ఇందుకు బస్సు చార్జీలుగా మెట్పల్లి నుండి ఒక్కరికి 650 ఖానాపూర్ నుండి 600 రూపాయలు ఉంటుందన్నారు ఒక్కరోజు ప్రత్యేక యాత్రలో నిర్మల్ జిల్లాలోని కాలువ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ దర్శనం అలాగే కదిలి పాప హరేశ్వరం ప్రాచీన శివాలయం కల్లూరు సాయిబాబా కొరడి గణపతి తో పాటు అశేష భక్తులను ప్రతి గణేష్ నవరాత్రుల్లో ఆకట్టుకుంటున్న కర్ర గణపతి పాలాజ్ పుణ్యక్షేత్రాన్ని సైతం దర్శించుకుంటామని తెలిపారు

# భక్తుల పాలిట కొంగుబంగారమై విరాజిల్లుతున్న పాలజ్ కర్ర వినాయకుడు

## ప్రతిష్టాపననే తప్ప నిమజ్జనం లేని ఏకైక కర్ర వినాయకుడు

## తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దులో కొలువుదీరిన కర్ర గణపతి

## 76 సంవత్సరాలుగా భక్తులచే పూజలు అందుకుంటున్న కర్ర వినాయకుడు

## 11 రోజులపాటు పరుగు రాష్ట్రాల నుంచి భక్తుల రాక

## స్వతంత్రానికి పూర్వం ఈ ప్రాంతంలో విజృంభించిన మహమ్మారులు

## వినాయక విగ్రహ ప్రతిష్టాపన అనంతరం పూర్తిగా నయమైన మహమ్మారులు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 1 ,( ప్రజాజ్యోతి ).**



సాధారణంగా వినాయక ఉత్సవాల ముగింపు సందర్భంగా గణేష్ విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేస్తుంటారు. కానీ తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దులో కొలువుదీరిన కర్ర గణపతి మాత్రం అందుకు పూర్తి భిన్నం. ఉత్సవాలలో భాగంగా పదకొండు రోజుల విశేష పూజల తర్వాత ఈ లంబోదరుణ్ణి ఊరేగించి ఒక ప్రత్యేక గదిలో భద్రంగా ఉంచడం ఇక్కడ ఆనవాయితీ. తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దు గ్రామమైన పాలజ్ గ్రామంలో కొలువుదీరిన కర్ర గణపతి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతూ భక్తుల పాలిట కొంగు భంగారమై విరాజిల్లుతుంది. 11 రోజులపాటు జరిగే ఈ వేడుకలకు ఇతర రాష్ట్రాల నుంచి వేలాదిమంది భక్తులు తరలివస్తుంటారు. ఈ సంవత్సరం వినాయక చవితి ప్రారంభం రోజునుంచే వర్షాలు ,వరదలు ముంచెత్తుతున్నా కూడ ఇక్కడ భక్తుల తాకిడి ఏమాత్రం తగ్గలేకపోవటం విశేషం ,మరోవైపు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని పోలీసులు భారీ బందోబస్తు చేపట్టారు. పాలజ్ గ్రామం మహారాష్ట్రలో ఉన్నా కూడ ఇక్కడి మాట తీరు, సంస్కృతీ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, బంధుత్వాలు, మన తెలంగాణా ప్రాంతంతోనే ముడిపడి ఉంటాయి. చూడటానికి చిన్న గ్రామమైన వినాయక చవితి వచ్చిందంటే చాలు ఊరంతా పండగ వాతావరణం నెలకొంటుంది. గణేష్ ఉత్సవాల సందర్భంగా పదకొండు రోజులపాటు గ్రామస్థులు ఎంతో నియమనిష్టలతో ఉంటారు. అంతేకాకుండా ప్రత్యేక వినాయక దీక్షలు చేపడతారు. కోరిన కోర్కెలు తీర్చే దేవుడిగా ఈ కర్ర గణేశునికి పేరుంది. దీంతో ఇతర ప్రాంతాలనుండి సైతం ఇక్కడికే భారీ సంఖ్యలో భక్తులు తరలి వస్తుంటారు. నిర్మల్ జిల్లా మహారాష్ట్రకు సరిహద్దులో ఉన్న పాలజ్ గ్రామస్తులు కర్ర గణపతిని తయారు చేయించి 76 ఏళ్లుగా కొలుస్తున్నారు. ఈ గ్రామంలో ఒకే విగ్రహాన్ని పూజించడం ప్రత్యేకత. అందుకే ఈ గ్రామం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తోంది1948 సంవత్సరంలో మొదటిసారిగా ఈ కర్రగణపతిని విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఆ ఏడాది గ్రామంలో అంటువ్యాధులు ప్రబలి సుమారు 30 మంది చనిపోయారట అయితే ఆ సమయంలోనే వినాయక చవితి పండగ వచ్చిందట. మహమ్మారి బారి నుండి రక్షించుకోడానికి గ్రామంలో వినాయకుని ప్రతిష్టించాలని నిర్ణయించుకున్నారటా. వెంటనే నిర్మల్‌లో ఉన్న కళాకారుని చేత కర్ర గణపతి విగ్రహాన్ని తయారు చేయించి, గ్రామంలో ప్రతిష్టించి నవరాత్రులు భక్తి శ్రద్దలతో కొలిచారట. దాంతో అంటువ్యాధులు పూర్తిగా మటుమాయం కావడంతో గ్రామస్థులు ఊపిరి పీల్చుకున్నారట. అప్పటినుండి ఆ కర్ర గణపతిని ప్రతి ఏటా ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారట. ఉత్సవాలలో భాగంగా చివరి రోజున విగ్రహాన్ని ఊరేగించి గ్రామ సమీపంలో ఉన్న వాగువద్దకు తీసుకెళ్లి, వాగునీళ్ళు విగ్రహానిపై నీల్లు చల్లుతారు. ఆ తర్వాత మళ్ళీ కర్ర గణపతిని ప్రత్యేక గదిలో బద్రపరుస్తారు.

### నిర్వహణ మొత్తం గ్రామస్తులదే

ప్రతి సంవత్సరం వినాయక ఉత్సవాలను గ్రామస్తులై వైభవంగా నిర్వహిస్తారు. ఉత్సవాలలో వచ్చిన ఆదాయంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చక్కటి వసతులు కల్పిస్తారు. ఉత్సవాలలో భక్తులకు ప్రతిరోజు భోజన సౌకర్యం వసతి సౌకర్యం చక్కటి పరిశుద్ధమైన మంచినీటి సౌకర్యాన్ని కల్పిస్తున్నారు. భక్తులకు ప్రతిరోజు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నారు

### పాలజ్ కు వెళ్ళటానికి మార్గమిదే..

నిర్మల్ జిల్లా భైంసా నుంచి 23 కిలోమీటర్ల దూరంలో ఉన్న పాలజ్ కు వెళ్ళటానికి ప్రైవేటు వాహనాలు ,ఆర్టీసీ బస్సు సౌకర్యం ఉంది. నిజామాబాద్ నుంచి కూడా పాలజ్ కు రావడానికి ప్రైవేటు వాహనాలు తీసుకొని రావచ్చు ఆర్టీసీ సౌకర్యం కూడా ఉంది.
ప్రతి ఏటా భక్తుల పాలిట కల్పవృక్షంలో



పెరుగుతున్న ఈ పాలజ్ గణపతి వద్దకు అధిక సంఖ్యలో భక్తులు వస్తుంటారు, కావున ప్రభుత్వం ఇంకా మెరుగైన రవాణా సౌకర్యం కల్పించే అవసరం ఎంతో ఉంది



# ఖానాపూర్ పట్టణంలో డబుల్ బెడ్ రూమ్ ల పై సమగ్ర విచారణ జరిపి అర్హులకు కేటాయించాలి

## అక్రమ కేసులు ఎత్తివేయాలి

## నిర్మల్ జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా

## వినతిపత్ర

## సిపిఐ (ఎం.ఎల్)న్యూ డెమోక్రసీ,ఎంసీపీ(యు),బీసీపిల డిమాండ్

**ఖానాపూర్ సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి )**

ఖానాపూర్ పట్టణంలో కొమురం భీం పంచముఖ హనుమాన్ చౌరస్తాలో నిర్మించిన డబుల్ బెడ్ రూముల పై సమగ్రంగా విచారణ జరిపి అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ లు కేటాయించాలని నిర్మల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ,ఎంసీపీఐ(యు) బహుజనకమ్యూనిస్టుపార్టీల ఆధ్వర్యంలో సోమవారం ధర్నా చేసి అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా సిపిఐ(ఎం. ఎల్) న్యూ డెమోక్రసీ ఖానాపూర్ డివిజన్ కార్యదర్శి సునారికారి రాజేష్, ఎం సి పి ఐ యు జిల్లా కార్యదర్శి అల్లెపు పీటర్, బహుజన కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి పసుపుల వెంకన్నలు మాట్లాడుతూ ఖానాపూర్ శివారులో కొమురం భీం చౌరస్తాలో గత ప్రభుత్వం నిరుపేదల కోసం కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ లో అనేక అవకతవకలు జరిగిన విషయం అధికార యంత్రాంగం కు తెలిసిందేనన్నారు. ఈ ఇండ్లపై అక్రమాలు జరిగాయని అనేక ఉద్యమాలు చేసిన సందర్భంలో పేదలపై కక్ష సాధింపు తో కేసులు పెట్టినారు. ప్రభుత్వం కేటాయించిన ఇండ్ల కంటే అత్యధికంగా నిరుపేదలు అప్లికేషన్ రావడం వల్ల లక్కీ డ్రా సిస్టం పెట్టి,అనేక తప్పులు జరిపారన్నారు డబుల్ బెడ్ రూమ్ లక్కీ డ్రా ద్వారా వచ్చినటువంటి పేదలకు కేటాయించకుండా అక్రమార్కున రాజకీయ అండతో ధనవంతులకు అవినీతి అక్రమాలకు పాల్పడి డబ్బులు ఇచ్చిన వారికే కేటాయించారని తెలిపారు.నిజమైన పేదలకు
గత ప్రభుత్వం, అధికారులు చేసిన తప్పులను సరిచేసి ఇప్పటి ప్రభుత్వం, అధికారులు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.సమగ్రంగా పూర్తిస్థాయిలో తప్పులు జరుగకుండా సర్వే నిర్వహించాలని డిమాండ్ చేశారు.అప్పటినుండి ఇప్పటివరకు అనేక ఆందోళనలో చేస్తున్న పేదలపై కనీసం కనికరం చూపించడం లేదు. ఇప్పటికీ అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని ఆరోపించారు ఇ సమస్యను వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తున్నాంఅన్నారు అక్రమ అనర్హులను



తొలగించి అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నామని. లేనిచో శాతీయుతంగా దశలవారీగా ఆందోళన చేస్తాంమని భవిష్యత్తులో కార్యాచరణ ప్రకటిస్తాంఅన్నారు ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు దుర్గం లింగన్న, డబల్ బెడ్ రూమ్ సాధన కమిటీ సభ్యులు, తోట రాదా, గౌస్, పద్మ తదితరులు పాల్గొన్నారు,

# మున్సిపాలిటీ అధికారి పై కలెక్టర్ కు పిర్యాదు..



**ఆదిలాబాద్ టౌన్. సెప్టెంబర్ 1 (ప్రజాజ్యోతి)**

ఆదిలాబాద్ పట్టణం లోని వార్డ్ నంబర్. 14 సంజయ్ నగర్ లో ఇటీవలే కురిసిన భారీ వర్షాలకు రహదారులు గుంతలుగా మారాయి. గణేష్ విగ్రహాల ముందు రహదారి కూడ చాలా అధ్వానంగా అయింది. పిల్లలు గణనతుని దగ్గరకు వెళ్ళడానికి చాలా ఇబ్బంది పడుతున్నారు. ఆదివారం రోజున మున్సిపాలిటీ నుండి సంజయ్ నగర్ గణేష్ మండపల గుంటలో పోయాల్సిన నల్ల మట్టిని మున్సిపల్ ఇన్స్పెక్టర్ మున్సిపల్ సిబ్బంది ఇంటి ముందుకు తరలించారు . మట్టిని తరలించడం పై ఇది సరి కాదని స్థానికులు మున్సిపాలిటీ ఇన్స్పెక్టర్ ను ప్రశ్నించారు. అయిన లెక్క చేయకుండా వర్క్ ఇన్స్పెక్టర్ తరలించిన మట్టిని మున్సిపల్ సిబ్బంది ఇంటి ముందు పోసారు. కాలనీ వాసులు ఆవేదన కు గురై స్థానిక కాలనీ కౌన్సిలర్ కు విషయాన్ని చెప్పారు. మున్సిపల్ ఇన్స్పెక్టర్ ఇష్ట రాజ్యం గా ప్రవర్తించడంపై సోమవారం వారం రోజు న కౌన్సిలర్ భాదాల సృజన్ రెడ్డి స్థానిక సంజయ్ నగర్ కాలనీవాసులతో కలెక్టర్ కు పిర్యాదు చేసారు. మున్సిపల్ ఇన్స్పెక్టర్ పై తగు చర్య తీసుకోని, ఇప్పటికై గణేష్ మండపల ముందు గుంటలుగా ఉన్న రహదారి పై మట్టి పోయాలని విన్నపించారు. కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన వారిలో తాజా మాజీ కౌన్సిలర్ తో పాటు యాసం వికేష్, మాధవ్, సాయి, మున్నా, అఖిల్ రెడ్డి, రవితేజ ఉన్నారు.

# సమస్యలు పరిష్కరించాలి ఇబ్బంది పడుతున్నాము

### మోడల్ స్కూల్‌ల ఔట్సోర్సింగ్ సిబ్బందికి ఆరు నెలలుగా జీతాలెరలేదు - తీవ్ర ఆర్థిక ఇబ్బందులు

**నార్నూర్ సెప్టెంబర్ 01(ప్రజా జ్యోతి)**

రాష్ట్రంలోని 194 మోడల్ స్కూల్‌లలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ సిబ్బంది ు కంప్యూటటర్లు, ఫిజికల్ డైరెక్టర్లులు అటెండర్లు, వాచ్మెన్లకు గత ఆరు నెలలుగా జీతాలు రావడం లేదు. దీనివల్ల వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగుల పనికి తగిన సమాన వేతనం కూడా ఇవ్వకుండా, ప్రస్తుతం శ్రమదోపిడీకి లోనవుతున్నారు. ఇప్పటికే చిన్న జీతాలతో కుటుంబ పోషణ సాగిస్తున్న ఈ సిబ్బంది, జీతాలు కూడా ఆరు నెలలుగా రాకపోవడంతో తీవ్ర సంక్షోభంలోకి వెళ్లారు. కొన్ని కుటుంబాలు బతుకుదెరువు కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితికి కూడా దారి తీసింది.ప్రస్తుతం ు రాక ట్రాన్స్‌పోర్ట్ ఖర్చులు కూడా భరించలేని స్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో, సెప్టెంబర్ 1 నుండి జీతాలు అందేవరకు స్కూల్‌కు హాజరు కాకుండా నిరసన వ్యక్తం చేయాలని వారు నిర్ణయించారు.ఈ నిర్ణయం మోడల్ స్కూల్‌ల నిర్వహణపై తీవ్ర ప్రభావం చూపనుంది. ఎందుకంటే ప్రతీ మోడల్ స్కూల్లో సగటున 700 మంది విద్యార్థులు ఉన్నారు. కానీ వారి నిర్వహణకు కేవలం ఒక్క ఒక్క కంప్యూటర్ ఆపరేటర్, ఒక్క అటెండర్, ఒక్క వాచ్మన్ మాత్రమే ఉన్నారు. వీరి లేకుండా స్కూల్ నిత్య చర్యలు సక్రమంగా కొనసాగడం కష్టంగా మారుతుంది.ఈ సమస్యను గమనించిన తల్లిదండ్రులు కూడా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. మోడల్ స్కూల్‌లలో విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని, ఈ ఔట్సోర్సింగ్ సిబ్బందికి తక్షణంగా జీతాలు విడుదల చేయాలని కోరుతున్నారు.

# సిరికొండలో ఘణంగా బీసీ 42% రిజర్వేషన్ సంబరాలు

### సిఎం చిత్రపటానికి క్షిరాభిషేకం

### పలువురు బిఆర్ఎస్ నాయ కులు కాంగ్రెస్ లో చేరిక

**సిరికొండ, సెప్టెంబర్ 1, (ప్రజా జ్యోతి)**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి బిసి లకు 42 శాతం రిజర్వేషన్ లు కల్పిస్తా మని ప్రకటించిన నేపథ్యంలో సిరికొండ మండల కేంద్రములో సోమవారం కాంగ్రెస్ పార్టీ నా యకులు సంబురాలు జరుపు కున్నారు. మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా వా రు మాట్లాడుతూ ప్రజా పాల న ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలును చూసి బిఆర్ ఎస్ పార్టీ నాయకులు ఓర్వలేక పో తున్నారని విమర్శించారు. బి సిలకు అండగా రేవంత్ రెడ్డి స ర్కార్ అండగా ఉంటామని చె ప్పి బీసీలకు 42% విద్యా, ఉ ద్యోగ, రాజకీయాల్లో బీసీ బిడ్డ లుకు ప్రవేశ పెట్టారనిచెప్పారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి చిత్ర ప టానికి క్షిరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సిరికొండ మం డ ల కేంద్రానికి చెందిన పలువు రు బిఆర్ ఎస్ పార్టీ నాయకు లు ఇచ్చోడ పిఏసి ఎస్ (ఫా క్స్) డైరక్టర్ గొర్ల రాజన్న, సిరి కొండకు చెందిన ఎండీ జైనూ ల్, హైదర్, ముక్రం, చంటి ల స్మన్న, అన్వర్, కాంగ్రెస్ పార్టీలో చేరారు. సిరికొండ మండల కేం ద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు బత్తుల అశోక్ కు ప్రమాదంలో కాలు విరిగి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటు న్నా డని తెలుసుకుని కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గం ఇన్చార్జి ఆడే గజేందర్ పరామర్శించా రు. అనంతరం సిరికొండలో ఏ ర్పాటు చేసిన వినాయక మం డపాలని దర్శించుకొని మొక్కు లు తీర్చుకున్నారు. ఆయన వెంట ఇచ్చోడ మార్కెట్ చైర్మన్ కుంర సత్యవతి కోటేష్, మండ ల అధ్యక్షులు షేక్ ఇమామ్, మాజి జడ్పీటీసీ చంద్రకళ ర ఘురామ్, మార్కెట్ కమిటీ డై రెక్టర్ లు జగన్, ప్రకాష్, ఆనం ద్ రావు, మాధవ్ పటేల్, కం చం లక్ష్మన్, పట్టణ అధ్యక్షులు జెల్ల సతీష్ ఇమామ్,బొడ్డు న వీన్, బొడ్డు దత్తు, మైనారిటీ చై ర్మన్ ఎండీ రంజాన్, రషీద్, స దానందం, గురుమూర్తి, ప్రకాష్ పటేల్, గుణవంత్, బహదుప టేల్, బందు పటేల్, రమేష్, ఆఫిస్, ఎల్లయ్య, మంగగంగు లు ఎత్తున పాల్గొ న్నారు.

# బీసీ బిల్లు ఆమోదం చారిత్రా త్మక విజయం

### అతి పెద్ద మరో హామీ నెరవేర్చి న కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్య వాదాలు

### తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రా ష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 1, (ప్రజా జ్యోతి)**





అసెంబ్లీ సమావేశాలలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% బీసీల రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందడంపై ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు సం బురాలు చేసుకున్నారు. తెలం గాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్ర ధాన కార్యదర్శి బోరంచు శ్రీకాం త్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కేం ద్రంలోని అంబెడ్కర్ చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమంలో రా జ్యాంగ నిర్మాత డా బిఆర్ అం బెడ్కర్ విగ్రహానికి పూలమాల లు వేసి నివాళులు అర్పించా రు. అనంతరం రాహుల్ గాం ధీ, సీఎం రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు ల చిత్రపటానికి పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలిపారు. అ నంతరం టపాసులు పేల్చి, మి ఠాయిలు పంచుకుని సంబురా లు జరుపుకొన్నారు. ఈ సంద ర్భంగా బోరంచు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ బిసి రిజర్వేషన్లు అమలు చేసే ఘనత కాంగ్రెస్ పార్టీకె దక్కుతుందన్నారు. 10 ఏళ్ళు అధికారంలో ఉండి కేసీ ఆర్ బీసీలను అనగ దొక్కార ని, కేసీఆర్ చేసిన బిసి బిల్లు బి సిలకు మరణ శాసనం అయిం దని అన్నారు. బిసి కులఘనన చేసి పకడ్బందీగా బిసి బిల్లు తెచ్చి బిసిలకు రాజకీయ సుస్థి ర స్థానం కల్పిస్తున్న ఘనత ప్ర జాపాలన దేశానికే ఆదర్శంగా నిలుస్తోందన్నారు. రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే ఆశ యాల మేరకు ఎవరి జనాభా ప్రకారం వారి వాటా ఉండాల న్న లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తె లంగాణ ప్రభుత్వం పని చేస్తోం దన్నారు. కాంగ్రెస్ శ్రేణులు ప్రజ ల్లోకి ఈ విషయాన్నీ విస్తృతం గా తీసుకువెళ్లి అవగాహన క ల్పించాలని కోరారు. బిల్లుకు మద్దతు తెలిపిన ప్రతిపక్ష నా యకులకు ఆయన కృతజ్ఞత లు తెలుపుతూ, తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మ కంగా తీసుకున్న ఈ చర్యలను సమాజం సంపూర్ణాంగా స్వాగ తించాలని ఆయన ఆకాంక్షిం చారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మునిగే ల నర్సింగ్, మావల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మ పురి చంద్రశేఖర్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల నాగరాజు, మాజీ టౌ న్ అధ్యక్షులు ఎండి వసీం, మా జీ వైస్ ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ రహీమ్ ఖాన్, సీనియర్ నాయకులు తడిసెన వెంకట్ రెడ్డి, నలిమేల నవీన్ రెడ్డి, బండి దేవి దాస్ చారి, ఎస్ కె రాజ్ మహమ్మద్, కోరా టి ప్రభాకర్, మర్సకోళ్ల గౌతమ్, రేండ్ల రాజన్న, పోచారాం , ఎం డి అప్సర్, సమీ ఉల్లా ఖాన్, ఎ స్ కె అలీమ్, ఎస్ కె. ఫయిమ్, ఎస్ కె. తదితరు లు పాల్గొన్నారు.

# ప్రజా వాణి అర్జీలు పరిష్క రిం చాలి ..జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 2,( ప్రజా జ్యోతి)**

ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా దేశించారు. ప్రజా వాణి సందర్భంగా సోమవారం కలెక్టరేట్ సమావేశ మంది రం లో అర్జీదారుల నుండి అర్జీల ను జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామలాదే వి, ట్రైనీ కలెక్టర్ సలోని లు,ఆ యా మండలాల నుండి వచ్చి న అర్జీదారుల నుండి వచ్చిన ఫిర్యాదులను కలెక్టర్ స్వీకరిం చి, ఆయా శాఖలకుఅప్పగిస్తూ త్వరిత గతిన పరిష్కరించాల ని ఆన్నారు. ఈ సందర్భంగా 84 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.



# గణపతి నిమజ్జన కార్యక్రమాలను సరైన సమయంలో పూర్తి చేయాలి

### పట్టణంలోని పలు ప్రధాన గణ పతి మండపాలను దర్శించిన జిల్లా ఎస్పీ

### నిమజ్జన ఉత్సవాలను ప్రశాం త వాతావరణంలో నిర్వహిం చుకోవాలి

### యువతతో నేరుగా మాట్లాడి సూచనలు

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 1, (ప్రజా జ్యోతి)**

గణపతి నవరాత్రి ఉత్సవాల ను ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో ప్రశాంత వాతావరణంలో జరగడానికి యువతతో నేరు గా మాట్లాడుతూ పోలీసు, ప్ర జల సత్సంబందాలను మెరుగుపరచడానికి జిల్లా పోలీసు యంత్రాంగం కృషి చేస్తుందని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. ఆదిలాబాద్ పట్టణంలోని ప లు ప్రధాన గణపతి మండపా లను జిల్లా



ఎస్పీ సోమవారం సాయంత్రం ప్రత్యేకంగా దర్శిం చి పూజా కార్యక్రమాల నిర్వ హించి గణనాథుని సేవలో పా ల్గొన్నారు. ముఖ్యంగా ఆదిలా బాద్ పట్టణంలోని బొక్కల గూ డా, వినాయక చౌక్, బ్రాహ్మణ వాడ, తిరుపెల్లి, శివాజీ చౌక్, శాంతినగర్ ప్రాంతాలలోని ప లు ప్రధాన గణపతి మండపా లను దర్శించి గణపతి మండ ప కమిటీ సభ్యులతో నేరుగా మాట్లాడి నిమజ్జనాన్ని సరైన సమయంలో పూర్తి చేయాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప టిష్టమైన గట్టి బందోబస్తు ఏ ర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పట్టణంలోనిజామా మజీద్ ప్రాంతాన్ని పరిశీలించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పో లీసు సిబ్బందికి పలు సూచన లు చేశారు. దాదాపు పట్టణం లోని పది మండపాలను దర్శిం చి పూజా కార్యక్రమాలు నిర్వ హించారు. మండపాల వద్ద జి ల్లా ఎస్పీని గణపతి మండప కమిటీ సభ్యులు ఘణంగా స త్కరించారు. మండపాలలో సీ సీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎలాంటి అత్యవసర సమయం లోనైనా డయల్ 100 ద్వారా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కా ర్యక్రమంలో ఆదిలాబాద్ డిఎ స్పి ఎల్ జీవన్ రెడ్డి, ఆదిలా బాద్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి సునీల్ కుమార్, సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

## నిషేధాజ్ఞల మద్య ఆందోళన లు చేసిన 20 మంది కేసులు

ఆదిలాబాద్ టు టౌన్ ఇన్స్పెక్ట ర్ కె. నాగరాజు

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 1, (ప్రజా జ్యోతి)

జిల్లాలో పోలీసు చట్టం-30 అ మల్లో ఉన్నప్పటికి ఎలాంటి అ నుమతులు లేకుండా ఆందోళ నలకు పూనుకున్న 20 మంది పై సోమవారం కేసు నమోదు చేసినట్లు ఆదిలాబాద్ టూ టౌ న్ ఇన్స్పెక్టర్ కే.నాగరాజు తెలి పారు. సాత్నాల మండలం స లాయితండాకు చెందిన చౌహా న్ కమలాబాయి చేనులో మృ తి చెందగా శవ పరీక్ష కోసం రి మ్స్ మార్చురీకి గత నెల 30న తరలించారన్నారు. ఆమె మృ తికి రెవేన్యూ అధికారులే కార ణమంటూ ఆ రోజు రిమ్స్ శవా గారం వద్ద, కలెక్టర్ కార్యాల యం ముందు ఆమె బంధువు లు ఆందోళనలు చేపట్టి ప్రజా జీవనానికి భంగం కలిగించటం తో పాటు పోలీసుల విధులకు ఆటంకం కలిగించారన్నారు.ఈ మేరకు టూ టౌన్ ఎస్ఐ విష్ణు ప్రకాష్ ఇచ్చిన ఫిర్యాదు మేర కు చౌహాన్ దత్తు, అంకుష్, కై రాం, రాఠోడ్ దినేష్, రాఠోడ్ శ్యాంరావు నాయక్, చౌహాన్ రాంలాల్, చౌహాన్ సంతోష్, జాదవ్ జగన్తో పాటు మరో 12 మందిపై కేసు నమోదు చేసిన ట్లు పేర్కొన్నారు.

# ఆదిలాబాద్ మహిళల కై షీ టీం బృందం

### మహిళల భద్రత సురక్షత ము ఖ్యం

### ఆకతాయిల వేధింపుల పై ప్ర త్యేక దృష్టి

### గణపతి నవరాత్రి ఉత్సవాల లో ప్రత్యేక పాత్ర పోషిస్తున్న షీ టీం

### మహిళలను వేధించిన, మహి ళల సమస్యల కై అందుబాటు లో ఆదిలాబాద్ షీ టీం

### 27 అవగాహన కార్యక్రమాలు

### గత నెలలో 135 సార్లు హాట్ స్పాట్ ల తనిఖీ

### 3 ఎఫ్ఐఆర్ ల నమోదు,18 ఈ పెట్టి కేసుల నమోదు

### 1 కౌన్సిలింగ్ నిర్వహించి సమ స్య పరిష్కారం

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 1, (ప్రజా జ్యోతి)**



మహిళల భద్రతకై రక్షణకై ఆ దిలాబాద్ జిల్లా షీటీం బృందం అందుబాటులో ఉంటూ సమ స్యలను పరిష్కరిస్తూ ప్రజల ర క్షణకై విధులను నిర్వర్తిస్తుందని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఈ సంద ర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడు తూ గణపతి నవరాత్రి ఉత్స వాలలో రాత్రి సమయాలలో ఆకతాయిలు అల్లరి చేస్తూ మ హిళలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. షీ టీం బృందం ప్రత్యేకంగా రాత్రి సమయాలలో రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాలలో సంచరిస్తూ మహిళలను వేధిస్తున్న వారిపై దృష్టి సారించిందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఆదిలాబాద్ షీ టీం బృందాలు యువతుల కు, విద్యార్థిని విద్యార్థులకు, ప ని స్థలాలలో మహిళలకు ప్ర త్యేకంగా 27 అవగాహన కార్య క్రమాలు నిర్వహించి చైతన్య పరచడం జరుగుతుందని, ఈ సందర్భంగా ఆగస్టు నెలలో షీ టీం బృందాల ద్వారా 3 ఎఫ్ ఐ ఆర్ కేసులు, 18 ఈ పెట్టీ కేసు ల నమోదు చేయడం జరిగిం దని తెలిపారు. షీ టీం బృందా లు నెల రోజులలో జిల్లా వ్యా ప్తంగా ఉన్న 42 హాట్ స్పాట్ లలో 135 సార్లు తనిఖీ చేయ డం జరిగిందని, పలు గ్రామాల లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలి పారు. ఆదిలాబాద్ షీ టీం బృంద సభ్యులు చాకచక్యంగా ఉంటూ ఇతర జిల్లాల వారిని సైతం పట్టుకుంటూ తమకం టూ ప్రత్యేక స్థానాన్ని జిల్లాలో నెలకొల్పుతున్నారు. వివిధ ప్రదేశాలలో ఉండి మహిళలను వేధిస్తున్న వారిని ఆదిలాబాద్ కి రప్పించి కేసులను నమోదు చేయడం జరిగిందని తెలిపా రు. రెడ్ హ్యాండెడ్ గా ఒకరిని పట్టుకొని కేసు నమోదు చేయ డం జరిగిందన్నారు. కౌన్సిలింగ్ ద్వారా ఒక కేసులో పరిష్కారం చూపబడింది అని తెలిపారు. ఆపత్కాల సమయంలో ఆది లాబాద్ షి టీం బృందాలను సంప్రదించాలంటే8712659953 నంబర్ కు ఫోన్ ద్వారా సం ప్రదించాలన్నారు. ఆరు కౌన్సి లింగ్ కార్యక్రమాలు నిర్వహిం చి కుటుంబ కలహాలను మహి ళల పట్ల జరిగే కలహాలను పరి ష్కరించడం జరిగిందని తెలి పారు. అవగాహన కార్యక్రమా లలో చైల్డ్ మ్యారేజ్, గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ లపై, ప్ర స్తుతం మహిళల పట్ల జరుగు సైబర్ నేరాల పై, సోషల్ మీడి యాలలో జరుగు నేరాలపై అ వగాహన కల్పిస్తూ యువతను చైతన్య పరచడం జరుగు తుం దని తెలిపారు.

# గిరిజనుల సమస్యల పరిష్కా రం పై ప్రత్యేక దృష్టి

### ఉట్నూర్ సమగ్ర గిరిజన అభి వృద్ధి సంస్థ పరిపాలన అధికా రి దామోదర్ స్వామి

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 1, (ప్రజా జ్యోతి)**



గిరిజనుల దరఖాస్తులను పరి ష్కరిష్కరించడంలో అధికారు ల సమన్వయంతో ప్రత్యేక దృ ష్టి సారించడం జరుగుతుందని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ పరిపాలన అధికారి దామోదర్ స్వామి అన్నారు. సోమవారం సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ కార్యాలయ సమావేశ మంది రంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన గిరిజన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఉట్నూరు మండలం శాంతిన గర్ గ్రామానికి చెందిన గోడం వి జయ తనకి ఏదైనా ఆశ్రమ పా ఠశాలలో వర్కర్ గా నియమిం చాలని ఆర్జి సమర్పించారు, మామడ మండలం రామదారి తండా గ్రామానికి చెందిన గం గ్లావత్ అమృత ఆర్ ఓ ఎఫ్ ఆ ర్ పట్టా ఇప్పించాలని, తలమ డుగు మండలం అర్లి (కే) గ్రా మానికి చెందిన నారు భూమ్మ న్న తన వ్యవసాయం లో బోర్ వెల్ మంజూరు చేయాలని, ఇంద్రవెల్లి మండలం హర్కపూ ర్ గ్రామానికి చెందిన లలిత త నకి ఇందిరమ్మ ఇళ్లు మంజూ రు చేయాలని కోరడంతో పా టు పింఛన్, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసా య, రెవెన్యూ శాఖలకు సం బంధించిన వివిధ రకాల సమ స్యలను పరిష్కరించాలని దర ఖాస్తుదారులు అర్జీలు సమ ర్పించారు. ఈ సందర్భంగా ఎ. ఓ. మాట్లాడుతూ ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను సం బంధిత శాఖల అధికారుల స మన్వయంతో త్వరితగతిన ప రిష్కరించే విధంగా చర్యలు తీ సుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ. (పివిటి జి) మెస్రం మనోహర్, పి. హెచ్ ఓ సందీప్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పా ల్గొన్నారు.

# శ్రీరామ్ సేన గణేష్ మండల్ ఆధ్వర్యంలో అన్నదానం

**ఆదిలాబాద్ టౌన్. సెప్టెంబర్ 1 (ప్రజాజ్యోతి )**

ఆదిలాబాద్ పట్టణం శాంతినగర్ లోని శ్రీరామ్ సేన గణేష్ మండల్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున యూత్ సభ్యులు గణనాథునికి ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కాలనీ వాసులు అందరు సుఖ సంతోషల తో ఉండాలని గణనాథుని వేడుకున్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక కాలనీవాసులు, శ్రీరామ్ సేన గణేష్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.



# బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు పట్ల కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 1, (ప్రజా జ్యోతి)**




అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఏకగ్రీవ ఆమోదం పట్ల ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఏఐసీసీ, టీపీసీసీ ఆ దేశాల మేరకు సంబరాలు జరుపుకున్నారు. ఆదిలాబాద్ కాం గ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి కం ది శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాసేవ భవన్ నుంచి సోమ వారం పెద్ద ఎత్తున హాజరైన కాంగ్రెస్ శ్రేణులతో ర్యాలీ నిర్వ హించారు. రేవంత్ రెడ్డికి ప్రభు త్వానికి మద్దతుగా పెద్దపెట్టున నినాదాలు చేశారు.బాణసంచా కాల్చి స్వీట్లు పంచుకొని సం బురాలు చేసుకున్నారు. బీసీ నేతలందరు ప్రభుత్వానికి సీ యం రేవంత్ రెడ్డికి ధన్యవాదా లు తెలిపారు. అనంతరం కాం గ్రెస్ ప్రముఖుల ఫ్లెక్షీలకు పాలా భిషేకం చేశారు . బిల్లు ఏకగ్రీవ ఆమోదం పొందడం పట్ల బీసీ లందరూ ఎంతో గర్విస్తున్నార ని, అసెంబ్లీ ఇంచార్జ్ కంది శ్రీని వాసరెడ్డి అన్నారు. ఇది చారి త్రాత్మక నిర్ణయం అన్నారు.. ఒక ఓసి ముఖ్యమంత్రి అయి ఉండి బీసీలకు 42 శాతం రిజ ర్వేషన్ అమలు చేయటాన్ని ఆయన స్వాగతించారు. ఇది బీసీ లందరికీ గర్వకారణం అ న్నారు. స్పెషల్ ఆర్డినెన్స్ ద్వా రా ఖచ్చితంగా స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలై తీరుతుంద న్నారు. ఆరు నూరైనా బీసీ బిడ్డలందరికీ న్యాయం జరు గుతుందన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు సరైన న్యాయం చేసిందన్నారు .42 శాతం రిజర్వేషన్ తో సత్కరించిందన్నారు. ఈ బిల్లు పట్ల కేవలం బీసీలు మాత్రమే కాకుండా ప్రజలందరూ కూడా హర్షిస్తున్నారన్నారు. బిజెపి బీఆర్ఎస్ లు బీసీలను కేవలం ఓటు బ్యాంకు గానే చూశాయని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం వాళ్లకు 42 శాతం రిజర్వేషన్ కల్పించి సరైన న్యాయం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలపై వ్యవసాయ అధికారుల ఆకస్మిక తనిఖీలు

**కాగజ్‌నగర్ రూరల్: సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి)**



కాగజ్ నగర్ మండలంలోని పలు ఎరువుల దుకాణాలు, గోడౌన్లలో సోమవారం రోజున వ్యవసాయ అధికారి రామకృష్ణ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉండేలా చూడాలని, స్టాక్ వివరాలను ఎప్పటికప్పుడు రైతులు చూడగలిగేలా స్టాక్ బోర్డుపై స్పష్టంగా ప్రదర్శించాలని ఆదేశించారు. ఎరువుల పంపిణీ తప్పనిసరిగా పి.ఓ.ఎస్ మెషిన్ ద్వారానే జరగాలని ఆయన హెచ్చరించారు. అధిక ధరలకు ఎరువులు అమ్మితే చట్టపరమైన చర్యలు తప్పవని కూడా స్పష్టం చేశారు. తనిఖీ సందర్భంగా అక్కడే ఉన్న రైతులకు నానో యూరియా వాడకం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. వ్యవసాయ శాఖ ఎల్లప్పుడూ రైతు సోదరులకు అండగా ఉంటూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందని తెలిపారు. డీలర్లు ఎవరైనా అధిక ధరలకు ఎరువులు లేదా నాసిరకం పురుగుమందులు అమ్మితే వెంటనే వ్యవసాయ శాఖకు ఫిర్యాదు చేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో సొసైటీలకు అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచి ప్రతి రైతుకు సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటామని వ్యవసాయ అధికారి భరోసా ఇచ్చారు. సాగులో ఎలాంటి సందేహాలు లేదా సలహాలు కావాలంటే రైతులు వ్యవసాయ శాఖను సంప్రదించాలని ఆయన కోరారు.

# స్వాగత వేదిక ఏర్పాటు చేయాలి

## మంచిర్యాల హిందూ ఉత్సవ సమితి నూతన కమిటీ
## మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కు వినతి పత్రం



**మంచిర్యాల ,01,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):**

మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సంపత్ ను మంచిర్యాల హిందూ ఉత్సవ సమితి నూతన కమిటీ సభ్యులు సోమవారం అయన కార్యాలయంలో కలిశారు . నిమజ్జనం జరిగే రోజున మంచిర్యాల లో అన్ని ఏర్పాట్లు చేయాలనీ కోరారు . అలాగే హిందూ ఉత్సవ సమితి నూతన కమిటీ అభ్యర్థుల మేరకు ఈ నెల 5న నస్పూర్ ప్రాంతం లో కూడా నిమజ్జనం కార్యక్రమం జరుగుతుంది కనుక సిసిసి కార్నర్ లో కూడా కొత్తగా స్వాగత వేదిక ఏర్పాటు చేయాలని కమిషనర్ కోరామని, వినతి పత్రం కూడా ఇచ్చినట్లు జరిగినది. అలాగే హిందూ ఉత్సవ సమితి సభ్యులు తెలిపారు .ఈ కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ రాజకిరణ్, కర్ణ కంటి రవీందర్, ఉపాధ్యక్షులు పూజారి ప్రభాకర్,, హరికృష్ణ,నస్పూర్ మాజీ చేర్మెన్ వేణు,ఉత్సవ సమితి కార్యదర్శి సదనపు శ్రీనివాస్ బద్రి నారాయణ, వెంకట్ రెడ్డి, ప్రతాప్, నటేశ్వర్ లు పాల్గొన్నారు.

## పాఠశాల భవనం నిర్మిస్తామని హామీ:కలెక్టర్

జాతీయ మానవ హక్కుల కమిటీ వినతి
ఆసిఫాబాద్, సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి)



ఆసిఫాబాద్: కెరమెరి మండలం బాబేఝరి గ్రామపంచాయతీ పాటా గుడా(కొలంగూడ ) లో ప్రాథమిక పాఠశాల భవనాన్ని మంజూరు చేయాలని, సోమవారం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రేను కలిసి వినతి పత్రం అందజేసి, విజ్ఞప్తి చేసిన జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్.ఆయన మాట్లాడుతూ.. పాఠశాల లేదని గతంలో ఫిర్యాదు చేయగా సీఆర్టీ ఉపాధ్యాయురాలిని గిరిజన శాఖ ద్వారా నియమించినందుకు. జిల్లా కలెక్టర్కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే త్వరలోనే పాఠశాల పక్కా భవనం నిర్మించాలని, జిల్లా కలెక్టర్ కు విన్నవించామన్నారు. సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ వీలైనంత త్వరగా ప్రత్యేక నిధులు మంజూరు చేసి పాఠశాల భవనం నిర్మిస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.

# రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు ఎంపికైన రివిలేషన్ పాఠశాల విద్యార్థి నాగుల శశివర్ధన్

**మంచిర్యాల ,01,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):**




మంచిర్యాల జిల్లాలో ఒక ప్రైవేట్ పాఠశాలలో జరిగిన జిల్లాస్థాయి యోగా పోటీలలో 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. రివిలేషన్ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న విద్యార్థి నాగుల శశివర్ధన్ జిల్లాస్థాయి యోగా పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి రెండు బంగారు పతకాలు సాధించి రాష్ట్రస్థాయి యోగ పోటీలకు ఎంపికయ్యాడు. బంగారు పథకాలు సాధించిన నాగుల శశివర్ధన్ ను రివిలేషన్ గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్మన్ రాపోలు విష్ణు వర్ధన్ రావు, పాఠశాల ప్రిన్సిపాల్ మద్దెర్ల లు ప్రశాంత్ ను శాలువాతో సన్మానించి అభినందించారు. పాఠశాల చైర్మన్ రాపోలు విష్ణువర్ధన్ రావు మాట్లాడుతూ, నాగుల శశివర్ధన్ రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి యోగా పోటీలకు సెలెక్ట్ కావాలని, కన్న తల్లిదండ్రులకు, చదువుకున్న పాఠశాలకు, మంచిర్యాల జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోచ్ అరుణ్, నాగుల శశివర్ధన్ తండ్రి నాగుల శ్రీనివాస్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జమ అయిన పైసలు పీ.ఫ్ డబ్బులను కార్మికుల అకౌంట్ లో వేయాలి

**మంచిర్యాల ,01,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):**



జమ అయిన కాంట్రాక్ట్ కార్మికుల పైసలలైన పీ.ఫ్ డబ్బులను కార్మికుల అకౌంట్ లో వేయాలని మంచిర్యాల జిల్లా కాంట్రాక్టు కార్మికుల సంఘం గౌరవ అధ్యక్షుడు హరి కృష్ణ కోరారు . సోమవారం మంచిర్యాల నగరపాలక సంస్థ కమిషనర్ కు వినతి పత్రం ఇచ్చారు .నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ కార్మికులుగా పనిచేస్తున్న 132 మంది కార్మికులకు గత కొన్ని సంవత్సరాలుగా పీ.ఫ్ తో పాటు ఈ ఎస్ ఐ గత కొన్ని సంవత్సరాలుగా వారి జీతాల నుంచి కట్ చేయడం జరిగిందని, 2020 నుండి జీతం నుంచి జమ చేయడం జరిగిందన్నారు

# నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చి సంక్షేమ బోర్డు బెనిఫిట్స్ ను ఎత్తి వేసే కుట్ర: సీఐటీయూ



**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి)**

సంక్షేమ బోర్డులో ఉన్న కానులను కార్మికులకు పెంచి ఇవ్వాలని తెలంగాణ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరి రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ఆసిఫాబాద్ మండల కేంద్రంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో జరిగిన తెలంగాణ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు హాజరై మాట్లాడారు.. కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చి సంక్షేమ బోర్డు బెనిఫిట్స్ ను ఎత్తి వేసే కుట్ర జరుగుతోందని, ఇటువంటి కుట్రలు తగదని హెచ్చరించారు. వేల్ఫూర్ బోర్డ్ లో ఉన్న నిధులు కార్మికులకే ఖర్చు పెట్టాలని, ఇతర రాష్ట్రాల్లో కార్డ్ హోల్డర్ గా ఉన్న 60 సంవత్సరాల పైబడిన కార్మికులకు నెలకు రూ 3000 రూ.లను పెన్షన్ ఇస్తున్నారు. అదే మాదిరిగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కార్మికులందరికీ పెన్షన్ ఇవ్వాలని తెలిపారు. భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులందరికీ ఇల్లు స్థలాల కోసం ప్రత్యేక నిధులు కేటాయించి, ఇవ్వాలన్నారు. బిల్డింగ్ కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రములో క్యాంపు నిర్వహించి బిల్డింగ్ వర్కర్స్ కి లేబర్ కార్డులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.మరణ బీమా 10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఆనంతరం నూతన మండల కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం మండల అధ్యక్షుడు కమలాకర్,మండల కార్యదర్శి నరసయ్య, కోశాధికారి సదయ్య, ఉపాధ్యక్షుడు శంకర్ రామచందర్, వెంకన్న, సహాయ కార్యదర్శులు మల్లేష్,సత్యనారాయణ, సోను, మండల కమిటీ సభ్యులు అప్రోచ్, నరేష్, మహేష్, మురళి, అనిల్, కొండయ్య, బిల్లు, బాలు.తదితరులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజేందర్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బాలకిషన్, మండలంలో ఉన్న భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఎన్నికల విధానం పై అవగాహన కల్పించేందుకే మాక్ పోలింగ్.

**విద్యాసంస్థల చైర్మెన్ ఎర్ర చంద్ర శేఖర్**

**జన్నారం,సెప్టెంబర్1(ప్రజాజ్యోతి)**




విద్యార్థులకు ఎన్నికల విధానం పై అవగాహన కల్పించేందుకే మాక్ పోలింగ్ ను నిర్వహించినట్లు రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్, మాజీ జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్ అన్నారు.సోమవారం రోజున మండల కేంద్రంలోని రాఘవేంద్ర లిటిల్ హన్స్ హై స్కూల్ నందు మాక్ పోలింగ్ నిర్వహించారు.పాఠశాల హెడ్ బాయ్ మరియు హెడ్ గర్ల్ ఎంపిక కోసం మాక్ ఎలక్షన్ నిర్వహించారు. పాఠశాల ప్రెసిడెంట్ ఎర్ర ప్రమీల ప్రభాకర్, చైర్మన్ ఎర్ర చంద్ర శేఖర్, డైరెక్టర్లు ఎర్ర మహేష్ ,ఎర్ర నరేష్ లతో పాటు విద్యార్థులు ఉత్సాహంగా మాక్ పోలింగ్లో పాల్గొని ఓటు హక్కు వినియోగించుకున్నారు. బ్యాలెట్ పేపర్ ద్వారా ఓటు వేయడం, ఓట్ల లెక్కింపు, ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలు జారీ చేసి,తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, అకాడమిక్ డీన్ హేమలత షిండే ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా వివిధ రంగాల ప్రజలకు విశిష్ట సేవలతో భారతీయ జీవిత బీమా సంస్థ అగ్రగామిగా నిలిచింది

**మంచిర్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ తిరుమలగిరి శ్రీనివాసరావు**

**మంచిర్యాలలో ఘనంగా బీమా వారోత్సవాలు**

మంచిర్యాల ,01,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ): దేశవ్యాప్తంగా వివిధ రంగాల ప్రజలకు విశిష్ట సేవలతో భారతీయ జీవిత బీమా సంస్థ అగ్రగామిగా నిలిచిందని మంచిర్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ తిరుమలగిరి శ్రీనివాసరావు తెలిపారు . ఎల్ఐసి ఆధ్వర్యంలో సోమవారం మంచిర్యాలలో జరిగిన 69వ బీమా వారోత్సవాల ప్రారంభ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు . ప్రమాద సందర్భాల్లో రెవెన్యూ సర్టిఫికెట్లు లేనప్పుడు సైతం స్థానిక సింగరేణి కార్మికుల క్లెయిముల చెల్లింపులు చేసిన ఎల్ఐసి ప్రజాసేవలో ముందుందని మంచిర్యాల ఛీఫ్ మేనేజర్ విశ్వేశ్వర్ తెలిపారు. పాలసీదారులకు విశిష్ట సేవలు అందించినందుకు గాను ఎల్ఐసి సంస్థ ఎన్నో అవార్డులను పురస్కారాలను సొంతం చేసుకుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల బ్రాంచి అసిస్టెంట్ డివిజనల్ మేనేజర్ సత్యప్రసాద్, అధికారులు సంజీవయ్య, బొమ్మకంటి సత్యనారాయణ, వికాసాధికారులు క్యాతం ప్రభాకర్, నరేష్, జగదీష్, అనోజ్ కుమార్, ఏజెంట్లు వాసు, రాజబాబ రెడ్డి, రాజేంద్ర ప్రసాద్, యం.రాందాస్, ఆర్. రాజేశం, శివరంజన్, రమేష్ బాబు, తిరుపతి రెడ్డి, రాజ మల్లయ్య, పోచయ్య, హిమశ్రీ, సోనీ, చరణ్ ఏజెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**కొమరం భీం జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 01 ప్రజా జ్యోతి**



ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు కొమరం భీమ్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టర్ భవన సమావేశం మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఆసిఫాబాద్ మండలం బూర్గుడ గ్రామంలోని ఎస్. సి. కాలనీకి చెందిన చిలారి శిల్ప రాణి తనకు దివ్యాంగ పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ పట్టణం పైకాజీ నగర్ కు చెందిన నైతం మోహన్ తన కూతురు రాజేంద్రప్రసాద్ బి. ఈడి. కళాశాలలో చదివినందున ధ్రువపత్రాలు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ మండల కేంద్రానికి చెందిన పెరుమాండ్ల వెంకటేష్ జనకాపూర్ శివారులో తనకు గల భూమికి పట్టా పాసు పుస్తకం జారీ చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ మండలం గోవిందపూర్ గ్రామానికి చెందిన విలాస్ తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ మండలం జనకాపూర్ కు చెందిన సమీనా బేగం తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. తిర్యాణి మండలం తలండి గ్రామానికి చెందిన పెట్టం రాజలింగు తమ తండ్రి పేరిట గల భూమికి పట్టా పాసు పుస్తకం జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కౌటాల మండలం కన్నెపల్లి గ్రామానికి చెందిన మొర్లే పాండు మేర తన తండ్రి పేరు గల భూమిని ఆయన మరణించినందున తమ పేరిట విరాస పట్టా మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు సందర్భంగా కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని దరఖాస్తులు పెండింగ్ లో లేకుండా చూడాలని అధికారులకు సూచించారు కార్యక్రమంలో సంబంధిత అధికారులు అర్జీదారులు పాల్గొన్నారు

# రైలు ద్వారా వచ్చే బొగ్గు రవాణా మార్గాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించాల

## సింగరేణి ఈడి (కోల్ మూమెంట్)

## బి వెంకన్న జాదవ్, ఐఆర్టిఎస్

**మంచిర్యాల ,01,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):**

రైలు ద్వారా వచ్చే బొగ్గు రవాణా మార్గాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించాలని, అలాగే ప్రతిరోజు నాలుగు నుండి ఐదు రేకుల బొగ్గు వచ్చే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సింగరేణి ఈడి (కోల్ మూమెంట్) బి వెంకన్న జాదవ్, ఐఆర్టిఎస్ మంచిర్యాల జిల్లా సింగరేణి ఎస్టిపిపి అధికారులను ఆదేశించారు .సోమవారం సింగరేణి ఈడి (కోల్ మూమెంట్) బి వెంకన్న జాదవ్, థర్మల్ పవర్ ప్లాంట్ లో (ఎస్టిపిపి) పర్యటించారు. ఈ పర్యటన లో భాగంగా ముందుగా కోల్ యార్డును, రైల్వే ట్రాక్ లైన్, ట్రాక్ హపర్ లను తనిఖీ చేశారు. బొగ్గు రవాణాలో ఏదైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు . ఇప్పటికే మూడో యూనిట్ కు అనుమతులు రావడం జరిగిందనీ, కాబట్టి రాబోయే రోజుల్లో ప్లాంటు కు మరింత బొగ్గు అవసరమవుతుందని, దానికి అనుగుణంగా మరో ట్రాక్ హపర్ ను సిద్ధం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆ తర్వాత ప్రతిపాదిక స్థలాన్ని పర్యవేక్షించారు. తద్వారా ఒకేసారి రెండు రైలు రేకుల బొగ్గును ఖాళీ చేసే విధంగా, ఒకదానితో మరొదానికి, ఎటువంటి ఇబ్బందు లు రాకుండా నిర్మించుకోవలన్నారు. డిజిఎం(సి హెచ్ పి) వి వి సుధాకర్ రెడ్డి బొగ్గు రవాణా, దాని నిల్వ సామర్థ్యం వంటి విషయాలను తెలియజేసారు. అనంతరం యాష్ హ్యాండ్లింగ్ ప్లాంటును తనిఖీ చేసి ఫ్లై యాష్ , బాటమ్ యాష్ ఉత్పత్తి వివరాలు, యష్ అన్లోడింగ్, లోడింగ్ వంటి వివరాలను, యాష్ సరఫరాకు సంబంధించిన వివరాలను అక్కడి అధికారులను అడగడం జరిగింది. సూపరింటెం డెంట్ ఇంజనీర్ (యాష్ హ్యాండ్లింగ్ ప్లాంటు) కే వి శ్రీనివాస రావు ఫ్లై యాష్, బాటమ్ యాష్ ఉత్పత్తి, యష్ అన్లోడింగ్, లోడింగ్ ప్రక్రియ రైలు ద్వారా లోడింగ్ చేసే విధానాన్ని వివరించారు. అలాగే ఫ్యూయల్ ఆయిల్, డిజిల్ ట్రాక్ లైన్ ను తనిఖి, ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ ను సందర్శించారు . ఇటీవల జరిగిన సేఫ్టీ అవార్డుల ప్రధానోత్సవం లో ఎస్టిపిపి సోలార్ ప్లాంట్ కు అవార్డు రావడం పట్ల ఈడి (కోల్ మూమెంట్) బి వెంకన్న జాదవ్ సంతోషం వ్యక్తం చేశారు. తదనంతరం మెయిన్ ప్లాంట్ ని సందర్శించగా , మెయిన్ కంట్రోల్ రూమ్ లో డిజిఎం(సిస్టం ఎఫిసిఎన్సి) వీర బ్రంహం, ఈడి కోల్ మూవ్మెంట్ బి వెంకన్న జాదవ్ కు విద్యుత్ ఉత్పత్తి ఏ విధంగా జరుగుతుందో నమూనా ద్వారా వివరించారు . అలాగే ప్రస్తుతం జరుగుతున్న ఉత్పత్తి వివరాలను కూడా తెలియజేశారు. ఆ తర్వాత ఎస్టిపిపి పరిపాలనా భవనం లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, మొదటి సారి ప్లాంటు కు వచ్చిన ఈడి (కోల్ మూమెంట్) బి వెంకన్న జాదవ్ ను అధికారులు ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో జిఎం ఎస్టిపిపి కె శ్రీనివాసులు, జిఎం (పిసిఎస్) ఎం నరసింహారావు , ఏజిఎం ఫైనాన్స్ మురళీధర్ , ఏజిఎం (ఈ అండ్ ఎం) మదన్మోహన్, ఏజిఎం ఎస్ శ్రీనివాస్, డీజీఎం డి. పంతుల, డీజీఎం(సివిల్) అజాజుల్లా ఖాన్ , డిజిఎం(సి హెచ్ పి) వివి సుధాకర్ రెడ్డి, డిజిఎం (ఆపరేషన్స్) ఎం వి వేణు గోపాల్ , డిజిఎం(సిస్టం ఎఫిసిఎన్సి) వీర బ్రంహం , ఎస్వొఎం మల్లన్న, ఎస్ ఓ టు ఈడి కే వెంకటయ్య , ఎస్ఓటు జిఎం శంకర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.



# రాబోయే రోజుల్లో యువత ఉన్నత విద్యతో పాటు రాజకీయాల్లోనూ ఎదగాలి ..ఎంపీ గడ్డం వంశీకృష్ణ

మంచిర్యాల ,01,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):




రాబోయే రోజుల్లో మీ అందరూ ఉన్నత విద్యతో పాటు రాజకీయాల్లోనూ ఎదగాలని కోరుకుంటున్నానని యువతకు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పిలుపునిచ్చారు.సోమవారం హైదరాబాద్ యూసుఫ్‌గూడలోని ఎన్ ఐ %-%ఎంఎస్ఎంఇ ప్రాంగణంలో ప్రతిష్ఠాత్మకంగా యంగ్ ఇండియన్స్ పార్లమెంట్ %-% ఉయిప్ 2.0 రీజినల్ రౌండ్ కు ఎంపీ గడ్డం వంశీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు . యంగ్ ఇండియన్స్ పార్లమెంట్ %-% ఉయిప్ 2.0 రీజనల్ రౌండ్ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమం రెండు రోజులపాటు నిర్వహింస్తున్నారు .దేశ భవిష్యత్తు నాయకత్వాన్ని తీర్చిదిద్దే ఆలోచనాధారులను స్వాగతిస్తూ ఈ సమావేశాలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై, యువతను ఉద్దేశించి విలువైన సందేశం ఇచ్చారు. అలాగే పలువురు వ్యాపారవేత్తలు, నిపుణులు పాల్గొన్నారు. ఈ రెండు రోజుల సమావేశాల్లో యువత, నిపుణులు, నాయకులు కలిసి దేశ అభివృద్ధి, నాయకత్వం, కొత్త ఆలోచనలపై చర్చించనున్నారు. ఈ సందర్భంగా ఎంపీ వంశీ మాట్లాడుతూ, విద్య ప్రతి ఒక్కరికీ చాలా ముఖ్యమని, దేశానికి ఏదో ఒకటి ఇవ్వాలనే ఆలోచనతోనే ఆధునాతన సాంకేతికతతో కొత్త ఆవిష్కరణలు తీసుకువస్తున్నామన్నారు . గత రెండు సంవత్సరాలుగా పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నో విషయాలు నేర్చుకున్నానని, పార్లమెంట్‌లో చాలా మంది యువ నేతలు ఉన్నారని గుర్తు చేశారు. ఎంపీ ఇచ్చిన సందేశం విద్యార్థులు, పాల్గొన్న వారిలో ఉత్సాహాన్ని నింపింది.

## వంజీరి పాఠశాల సందర్శించినఎంపీడీవో కోట ప్రసాద్ సదుపాయాల కోసం హామీ




కాగజ్ నగర్ రూరల్: సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి)

కాగజ్ నగర్ మండలంలోని వంజిరి గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో నేడు ఎంపీడీవో కోట ప్రసాద్ గారు సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న సదుపాయాలను పరిశీలించి అక్కడ ఉన్న పరిస్థితులు మరియు వసతులపై ప్రధానోపాధ్యాయుడు దామోదర్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పాఠశాలలో ప్రహరి గోడ కూలిపోవడం, బాలుర శౌచాలయం లేకపోవడం, ఇంకుడు గుంత, వంటగది అవసరాలు తక్షణమే పరిష్కరించాల్సినవని గుర్తించారు. వీటి కోసం తగిన ప్రతిపాదనలు ఉన్నతాధికారులకు సమర్పించి, త్వరలోనే మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటానని ఎంపీడీవో కోట ప్రసాద్ హామీ ఇచ్చారు.పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల భద్రతతో పాటు వారి సౌకర్యాలు దృష్టిలో ఉంచుకుని తగిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

## కాసిపేట మోడల్ స్కూల్ కు ప్రత్యేక ఆర్టీసీ బస్సు ఏర్పాటు

కాసిపేట సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి)



కాసిపేట: మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్ కి విద్యార్థులు, సిబ్బంది వినతి మేరకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, మంచిర్యాల డిపో మేనేజర్ ప్రత్యేక ఆర్టీసీ బస్సు ఏర్పాటు చేసినట్లు కాసిపేట మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ తెలిపారు. నిత్యం సోమగూడెం, మందమర్రి, బెల్లంపల్లి పరిసర ప్రాంతాల నుండి 300 మందికి పైగా విద్యార్థులు పాఠశాలకు రాకపోకలు సాగిస్తున్నారు. సరైన రవాణా సౌకర్యం లేక విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారని. ప్రైవేటు వాహనాలపై ఆధారపడాల్సి రావడంతో ప్రిన్సిపాల్, సిబ్బంది, విద్యార్థుల విజ్ఞప్తి మేరకు మంచిర్యాల డిపో మేనేజర్ మంచిర్యాల నుండి మోడల్ స్కూల్ వరకు ప్రత్యేక బస్సు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా బస్సు ఏర్పాటు చేసినందుకు ఆర్టీసీ మంచిర్యాల డిపో మేనేజర్ కి పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మంచిర్యాల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా వినాయక నిమజ్జనం

మంచిర్యాల ,01,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):

మంచిర్యాల లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో సోమవారం వినాయక నిమజ్జనాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు దీపాల అలంకరణలతో, సాంస్కృతిక నృత్యాలతో అందరిని అలరించారు .



కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామక పాండురంగ శర్మ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి. అనూష , అధ్యాపక బృందం ,విద్యార్థులు వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విద్యార్థులకు చిత్రలేఖనం ,పాటల ,నృత్యాల పోటీలను నిర్వహించారు .ఈ కార్యక్రమాన్ని ఎన్ ఎస్ ఎస్-%×% మరియు ఎన్ ఎస్ ఎస్ -%××% ప్రోగ్రాం ఆఫీసర్ కె. రజిత,జి .ప్రభావతి, కల్చరల్ కోఆర్డినేటర్ కె.సరిత ఘనంగా నిర్వహించారు

## భారీ వర్షాల వలన వర్షాలు పడి వెళ్ళిన తర్వాత వ్యాధులు ప్రబైల్ అవకాశము ఉన్నందున కీటక వ్యాధులు మలేరియా డెంగ్యూ చికెన్ గునియా పట్ల అప్రమత్తంగా ఉండాలి

### వైద్యులు వైద్య సిబ్బంది జిల్లాలో సమయపాలన పాటించాలి

### డాక్టర్ ఎస్ అనిత , మంచిర్యాల జిల్లా నూతన వైద్య ఆరోగ్యశాఖ ఇన్చార్జ్



మంచిర్యాల ,01,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):

భారీ వర్షాల వలన వర్షాలు పడి వెళ్ళిన తర్వాత వ్యాధులు ప్రబైల్ అవకాశము ఉన్నందున కీటక వ్యాధులు మలేరియా డెంగ్యూ చికెన్ గునియా పట్ల అప్రమత్తంగా ఉండాలని మంచిర్యాల జిల్లా నూతన వైద్య ఆరోగ్యశాఖ ఇన్చార్జ్ డాక్టర్ ఎస్ అనిత సూచించారు . జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ ఆగస్టు 31 తేదీన కపదవి విరమణ చేసిన తరాత ఇందులో భాగంగా సోమవారం మంచిర్యాల జిల్లా నూతన వైద్య ఆరోగ్యశాఖ ఇన్చార్జ్ అధికారిగా డాక్టర్ ఎస్ అనిత బాధ్యతలు స్వీకరించారు . జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించి తగు సూచనలు ఆదేశాలు ఇచ్చారు .వైద్యులు వైద్య సిబ్బంది జిల్లాలో సమయపాలన పాటించాలని అదేవిధంగా వర్షాలు పడడము దీనివల్ల భారీ వర్షాల వలన వర్షాలు పడి వెళ్ళిన తర్వాత వ్యాధులు ప్రబలి అవకాశము ఉన్నందున కీటక వ్యాధులు మలేరియా డెంగ్యూ చికెన్ గునియా లాంటివి ప్రభలే అవకాశం ఉందని, అదేవిధంగా నీటితో సంబంధమైన అతిసారము, డీసెంట్రీ టైఫాయిడ్ లాంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు జాగ్రత్త పడాలన్నారు . ముఖ్యంగా దోమల ద్వారా చాలామంది జూరాల వాడిన పడడం జరుగుతుందని, కావున ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని, ఇంటి చుట్టూ పరిసరాలలో నీటినిలు లేకుండా చేసుకోవాలని, వారానికి రెండు రోజులపాటు డ్రైడే పాటించాలని, అదేవిధంగా ఇంటి చుట్టుప్రక్కల చిన్నచిన్న పడేసిన పాత్రలలో నీరు నిలువ ఉంటుందని వాటిలో దోమలు గుడ్లు పెట్టి లార్వాలు అభివృద్ధి చెంది దోమలు తయారవుతామని, కావున ప్రజలందరూ జాగ్రత్త పడాలని శుభ్రం చేసుకోవాలని కోరారు . అదేవిధంగా వైద్యాధికారులందరూ మునిసిపల్ సిబ్బందితో , గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని , ప్రభావిత ప్రాంతాలలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని, అన్ని ఆశ్రమ పాఠశాలలు రెసిడెన్షియల్ పాఠశాలలో రెండవ విడత డ్రై కార్యక్రమాలు జరుగుతున్నందున వైద్యులు వైద్య సిబ్బంది పర్యవేక్షించాలన్నారు . అదేవిధంగా జిల్లాలో అన్ని కార్యక్రమాలు జాతీయ కార్యక్రమాల్లో జిల్లాను ముందు ఉంచాలని, ముఖ్యంగా మాతా శిశు సంరక్షణ టీకా కార్యక్రమము అసంక్రమణ వ్యాధులు లింగ నిర్ధారణ పరీక్షలు చేయకుండా చర్యలు చేపట్టడం, ఆసుపత్రుల్లో " ప్రసవాలు సిజేరియన్లు వద్దు -సాధారణ ప్రసవాలే ముద్దు" అనే నినాదంతో ప్రచారం చేయాలని కోరారు . ముఖ్యంగా ఈ జిల్లాలో అత్యవసర సేవల కోసం 108 అంబులేసులు 18 ఉన్నాయని , వాటి సర్వీసులను ఉపయోగించుకోవాలని, అదే విధంగా రోజు వారి వివరాలను జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయానికి తెలియజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కృపాబాయి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ప్రసాద్ ప్రోగ్రామ్ ఆఫీసర్ బుక్క వెంకటేశ్వర్ జిల్లా మాస్ మీడియా అధికారి వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా వైద్య ఆరోగ్యశాఖలోని వైద్య ఆరోగ్య సిబ్బంది ఆఫీసు సిబ్బంది ఆమెను సన్మానించారు .

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఫిర్యాదుల సేకరణ కార్యక్రమం

రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 1 (ప్రజాజ్యోతి):

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్ చౌక్ వద్ద బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ ఆదేశానుసారం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు,చెన్నూరు మాజీ శాసనసభ్యులు బాల్క సుమన్ అప్పుడే మంచిగా ఉండే అను పైలెట్ కార్యక్రమం ద్వారా నేరుగా ప్రజల నుండి ఫిర్యాదుల సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ చెన్నూరు నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ రాజా రమేష్, పట్టణ అధ్యక్షులు కంభగోని సుదర్శన్ గౌడ్, సీనియర్ నాయకులు రామిడి కుమార్, అలుగుల సత్తయ్య, మాజీ కౌన్సిలర్లు పోగుల మల్లయ్య, రేవెల్లి ఓదేలు, జిలకర మహేష్, అనిల్ రావు, వార్డు ఇన్చార్జి లు నండిపేట సదానందం, వేనంక శ్రీనివాస్, చంద్ర మొగిలి,వేముల వెంకటేష్,పిల్లి సతీష్,కలవల సతీష్, యువ నాయకులు రామిడి లక్ష్మీ కాంత్, చంద్ర కిరణ్, గోనె రాజేందర్, కొండ కుమార్, శివ, కుర్మ దినేష్, దేవి సాయి కృష్ణ, సురేష్, సాయి, మహిళా నాయకురాల్లు పూరెల్లి రాజేశ్వరి, మహిళలు పాల్గొన్నారు.



## మందమర్రి ఏరియాలో ఐటీ హరప్రసాద్‌కు ఘన స్వాగతం.



**మందమర్రి , సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి ):**

ఏరియాలోని జి.ఎం కార్యాలయంలో 01.09.2025న జరిగిన సమావేశంలో ఐటీ %ూణ% హరప్రసాద్ గారు తొలిసారి ఏరియాను సందర్శించారు. జి.ఎం విజయ్ ప్రసాద్ గారి ఆధ్వర్యంలో ఆయనకు పుష్పగుచ్చం అందజేసి, శాలువాతో సన్మానం చేశారు. అనంతరం జి.ఎం గారితో కలిసి %ఖీ=ూ% (ఫేస్ రికగ్నైజేషన్ సిస్టం), %ఘ్టూ% (వెహికల్ ట్రాకింగ్ సిస్టం)పై చర్చించారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్, డీ.జీ.ఎం (ఎఫ్%డ%ఏ) ఆర్.వి.ఎస్.ఆర్.కె ప్రసాద్, ఐ.ఈ.డి ఎస్.ఈ. కిరణ్ కుమార్, ఐ.టీ సీనియర్ ప్రోగ్రామర్ రవి, ఎన్విరాన్మెంట వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ కు రజక సంఘం ఆధ్వర్యంలో సన్మానం



**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 1 (ప్రజాజ్యోతి):**

రామకృష్ణాపూర్ రజక సంఘం ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ కి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చేసిన సేవలను గుర్తించుకొని రాజీవ్ చౌక్ నందు ఆయనకు శాల్వతో సన్మానం చేసారు. ఈ కార్యక్రమలో రజక సంఘం గౌరవ అధ్యక్షులు మడికంటి రాజయ్య, అధ్యక్షులు నడిగోట తిరుపతి, కోశాధికారి కంచర్ల శ్రీనివాస్, మాధవ్, మల్లయ్య, నాగరాజు, సారయ్య, సమ్మయ్య, సంపత్, కనకయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బి ఆర్ ఎస్ అండ

### మణుగూరు లో మృతి కార్మికుడి కుటుంబాన్ని బాల్క సుమన్ పరామర్శ

జైపూర్:సెప్టెంబర్ 01 (ప్రజా జ్యోతి)
మణుగూరులో ఇటీవల జరిగిన దుర్ఘటనలో చెరువులో పడి మృతి చెందిన సింగరేణి కార్మికుడు సుంకరి శ్రీనివాస్ కుటుంబాన్ని మాజీ ప్రభుత్వ విప్ మంచిర్యాల జిల్లా బి ఆర్ ఎస్ అధ్యక్షులు బాల్క సుమన్ సోమవారం పరామర్శించారు.జైపూర్ మండల కేంద్రంలోని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారు. కుటుంబ సభ్యులతో ముచ్చటించి వారి పరిస్థితిని తెలుసుకున్నారు.కుటుంబం ఎదుర్కొంటున్న కష్టాలను విని వారిని ధైర్యం చెప్పారు.ఇలాంటి విషాదాలు మరెవరికీ జరగకూడదు. మీ కుటుంబాన్ని పార్టీ పరంగా విధాలుగా ఆదుకుంటుంది అని భరోసా ఇచ్చారు.బాధిత కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు.



## పెన్షన్ బిక్ష కాదు అది విశ్రాంత ఉద్యోగుల హక్కు అని నినదించిన ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు

### సి.పి.ఎస్ రద్దుకు పెన్షన్ సంఘం మద్దతు

### మంచిర్యాల కలెక్టరేట్ కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జిలు ప్లే కార్డ్స్ ధరించి భారీ ఎత్తున ధర్నా




**మంచిర్యాల ,01,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):**

పెన్షన్ బిక్ష కాదు అది విశ్రాంత ఉద్యోగుల హక్కు అని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు జే.ఏ.సీ ఆధ్వర్యంలో సోమవారం సి.పి.ఎస్ విద్రోహక దినం పాటించారు. మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ఈ సందర్భంగా అందరు నల్ల బ్యాడ్జిలు ప్లే కార్డ్స్ ధరించి, ఎదురుగా భారీ ఎత్తున ధర్నా చేశారు. ఈ సందర్భంగా నాయకులు .బి. కృష్ణ, గుండెటి యోగేశ్వర్ లు మాట్లాడుతూ, ఓ.ఎస్ నుండి సి.ఎస్ వరకు ఆఫీసర్ వరకు అందరూ ప్రభుత్వ ఉద్యోగులేనని, ఉద్యోగ విరమణ పొంది ఏడాదిన్నర పాటు దాటిన ఇప్పటికీ ఒక్క విశ్రాంత ఉద్యోగులందరికీ రూపాయి కూడా ప్రభుత్వం అందించలేదని వాపోయారు. సి.పి.ఎస్ ను రద్దు చేయాలని ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని, రిటైర్డ్ అయినటువంటి ఉద్యోగుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని, పెన్షన్ ఉద్యోగుల హక్కు కానీ అది బిక్ష కాదని ప్లే కార్డ్స్ ధరించి నినాదాలు చేశారు. అనంతరం తెలంగాణ జేఏసీ మంచిర్యాల జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి, పొన్న మల్లయ్య ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు వివిధ నాయకులు కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల మంచిర్యాల జిల్లా సంఘం నాయకులు బి. కృష్ణ, బెజ్జంకి జగన్, గుండేటి యోగేశ్వర్, సత్యనారాయణ, తిరుపతి,కే నాగేశ్వర్, ఆండాలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా హెచ్ఎంఎస్ గౌరవ అధ్యక్షురాలుగా కల్వకుంట్ల కవిత

### శ్రీరాంపూర్ లో జరిగిన హెచ్ఎంఎస్ జనరల్ బాడీ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నిక

### నాయిని నర్సింహారెడ్డి తర్వాత హెచ్ఎంఎస్ గౌరవ అధ్యక్ష పదవి ఎన్నికైన రెండో బీఆర్ఎస్ నేత కవిత

**మంచిర్యాల ,01,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి ):**

సింగరేణిలోని హెచ్ఎంఎస్ అనుబంధ కార్మిక సంఘం సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ కు గౌరవ అధ్యక్షురాలిగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ లో శని,ఆదివారాల్లో రెండు రోజుల పాటు భారీ ఎత్తున నిర్వహించిన హెచ్ఎంఎస్ జనరల్ బాడీ సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ కవిత ను గౌరవ అధ్యక్షురాలుగా ఎన్నుకుంటున్నట్టు ప్రతిపాదించగా సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. నాయిని నర్సింహారెడ్డి తర్వాత హెచ్ఎంఎస్ యూనియన్ కు గౌరవ అధ్యక్ష



పదవి ఎన్నికైన రెండో బీఆర్ఎస్ నేత కవిత అని చెప్పవచ్చు . ఇక రెండవరోజు రాత్రి వరకు జరిగిన ఈ సమావేశంలో చేసిన ప్రధాన తీర్మానాలు వివరించారు .పాత వాలంటరీ రిటైర్మెంట్ స్కీం ను పునరుద్ధరించడం, వేలంపాట లేకుండా తెలంగాణ లోని బొగ్గు బ్లాక్ లను సింగరేణి కేటాయించడం, సింగరేణి కార్మికులకు పెర్క్స్ పై రియంబర్స్మెంట్ క్రింద ఐటీ రిటర్న్ ఇప్పించడం, సింగరేణిలో అలియాస్ నేమ్ కనిపించడము మారుపేరుల సమస్యతో బాధపడుతున్న కార్మికులను వన్ టైం సెటిల్మెంట్ కింద క్రమబద్ధీకరించడం , అనారోగ్య సమస్యలతో అండర్ గ్రౌండ్ అన్ఫిట్ అయి సర్ఫేస్ ఫిట్ తీసుకున్న సింగరేణి కార్మికులకు బేసిక్ ప్రొటెక్షన్ తో పాటు సూటబుల్ జాబ్ ఇప్పించడం, కార్మికులకి సొంత ఇంటి పథకం అమలు చేయడం సింగరేణిలో పెండింగ్ విజిలెన్స్ కేసులను క్రమబద్ధీకరించడం, జైపూర్ పవర్ ప్లాంట్ లో పనిచేస్తున్న భూనిర్వాసితులకు కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని తీర్మానించారు .అలాగే సింగరేణి కార్మికులకు కంపెనీ లాభాల వాటా 35 శాతం ఇప్పించడం , సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్ట్ వర్కర్స్ కి కంపెనీ లాభాల్లో 10 శాతం వాటా ఇప్పించడం, సింగరేణిలో పనిచేస్తున్న మహిళలకి వాళ్ళ విద్యార్హతకి తగిన ఉద్యోగాలు కలిపించాలని సమావేశంలో ప్రతిపాదించి ఏకగ్రీవంగా తీర్మానించారు .

## ఇందారంలో హెల్త్ క్యాంపు



**జైపూర్: సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి)**

జైపూర్ మండలంలోని ఇందారం గ్రామంలో సింగరేణి ఎస్టిపిపి యాజమాన్యం ఆధ్వర్యంలో హెల్త్ నిర్వహించారు,గత కొన్ని రోజుల క్రితం యూత్ కాంగ్రెస్ చెన్నూర్ నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ ఇలియాజుద్దీన్ ఎస్టిపిపి ప్రభావిత ప్రాంతాల ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ ని కోరిన విషయం తెలిసిందే.ఆ విజ్ఞప్తికి వెంటనే ఎంపీ స్పందించి, ఎస్టిపిపి ఈడీ కి లేఖ రాసి ప్రభావిత గ్రామాల్లో రెగ్యులర్ హెల్త్ చెకప్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.దీనికి అనుగుణంగా ఇందారం గ్రామంలో సింగరేణి ఎస్టిపిపి యాజమాన్యం తరపున హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయగా, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వైద్య పరీక్షలు,చేసుకొని మందులు పొందారు.ఈ సందర్భంగా మొహమ్మద్ ఇలియాజుద్దీన్ మాట్లాడుతూ అలాగే ఎస్టిపిపి యాజమాన్యానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## గోదావరి ముంపుకు గురైన పంటల పరిశీలన

జైపూర్: సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి)
జైపూర్ మండలం వేలాల గ్రామంలో గోదావరి చుట్టుపక్కల ఉన్న ప్రాంతాలకు భారీ వర్షాల కారణంగా ముంపుకు గురైన పంటలను టిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు టిఆర్ఎస్ పార్టీ తరపున అండగా ఉంటామని పంట నష్టం జరిగిన రైతులను ఓదార్చి ఇన్ని రోజులు కేవలం కాళేశ్వరం వలన వరదలు వచ్చాయి అని గ్లోబల్ ప్రచారం అంత వట్టిదే నని మరి ఇప్పుడు ప్రాజెక్ట్ గేట్లు తెరచిన కానీ గోదావరి వరదలు రావడం జరిగింది అని నష్ట పోయిన రైతులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని టిఆర్ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# బొగ్గుఉత్పత్తి పై కోల్ మైన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సమీక్ష



నస్పూర్ సెప్టెంబర్ 01(ప్రజా జ్యోతి)

నేడు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ అధికారి బి. వెంకన్న జాదవ్ శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో శ్రీరాంపూర్ ఏరియా బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత పై సమీక్షించి, శ్రీరాంపూర్ ఉపరితల గనిని ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ ఎం శ్రీనివాస్ సందర్శించారు .ఈ సందర్భంగా ఉపరితల గనిలో మొక్కలు నాటిఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ బి. వెంకన్న జాదవ్తో ఏరియా జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాస్ మొక్కలు నాటారు.శ్రీరాంపూర్ ఉపనితల గని యొక్క 2025 -26 ఆర్థిక సంవత్సర ఉత్పత్తి లక్ష్యం బొగ్గు నాణ్యత పై సమీక్షి నిర్వహించారు. క్వారీలోని కోల్ బెంచ్ లను ప్రత్యక్షంగా పరిశీలించి, వర్షాకాలంలో బొగ్గ రవాణాకు ఎటువంటి ఆటంకం జరగకుండా ఓబి ఉత్పత్తి లక్ష్యాలను తప్పనిసరిగా సాధించాలని అలాగే పర్యావరణాన్ని ప్రతి ఒక్కరూ కాపాడుతూ భవిష్యత్ తరాలకు మంచి గాలి, నీరు అందించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఓ..టూ.జి. ఎమ్ ఏన్. సత్యనారాయణ , ప్రాజెక్ట్ ఆఫీసర్ను ఏ. వెంకటేశ్వర్ రెడ్డి, చిప్ప వెంకటేశ్వర్లు , డీజీమ్ మార్కెటింగ్ శ్రీ సురేందర్ రాజు , డీజీమ్ ఫారెస్ట్ హరి నారాయణ , శ్రీరాంపూర్ ఉపరితల గని మేనేజర్ ఐ. శ్రీనివాస్ , ప్రాజెక్ట్ ఇంజనీర్ నాగరాజు , క్వాలిటీ మేనేజర్ కె. వెంకటేశ్వర్ రెడ్డి , గని రక్షణాధికారి శ్రీధర్ , సెక్యూరిటీ అధికారి జక్కా రెడ్డి పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



నస్పూర్, సెప్టెంబర్ 1, ప్రజా జ్యోతి

జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, సామాజిక, ప్రాథమిక, ఉప ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ ఇన్చార్జ్ అధికారిగా డా? ఎస్.అనిత బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ను కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ప్రోగ్రామ్ అధికారులు ప్రతి రోజు తమ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలను సందర్శించి నివేదిక అందించాలని, జ్వర బాధితులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్య చికిత్సలు అందించాలని, జ్వర సంబంధిత మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు. మలేరియా, డెంగ్యూ విష్యజ్వరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, వ్యాధుల ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించాలని తెలిపారు. పరిసరాల పరిశుభ్రత, దోమల వృద్ధిని అరికట్టేందుకు చేపట్టవలసిన చర్యలపై సంబంధిత శాఖల సమన్వయంతో ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. టి.బి. నియంత్రణపై సమీక్ష నిర్వహించి నివేదిక అందించాలని అధికారి బుక్క వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# చెన్నూరులో బడా వ్యాపారుల బంగారు దందా..?

- ప్రభుత్వ బ్యాంకులు పక్కన బెట్టి, వ్యాపారుల చెరలో రైతులు

- కొమ్ముకాస్తున్న అధికారయంత్రాంగం

చెన్నూరు సెప్టెంబర్ 01(ప్రజాజ్యోతి)

చెన్నూరు పట్టణంలో మార్వాడి సామాజిక వర్గానికి చెందిన కొందరు బడా వ్యాపారస్తులు వారికి తోడుగా కొంతమంది బంగారం దుకాణపు యజమానుల దారులు బంగారాన్ని తాకట్టు పెట్టుకొని నిర్వహిస్తున్న వడ్డీ వ్యాపారం దందా రైతుల పాలిట శాపంగా మారుతుంది. చెన్నూరు, కోటపల్లి, వేమనపల్లి మండలాలకు చెందిన ఎంతో మంది రైతులు తమ పంటల అవసరాలకు దిక్కులేని స్థితిలో తమ వద్ద ఉన్న బంగారాన్ని గాంధీ చౌక్ ఆవరణలో గల బడా వ్యాపారస్తుల వద్ద తాకట్టు పెట్టి తమ అవసరాలను తీర్చుకోవడాన్నే అదునుగా భావించి ఈ బడా వ్యాపారస్తులు ఇష్టానుసారంగా వడ్డీ వసూలు చేస్తూ రైతులను నిలువునా దోచుకుంటున్నట్లు ఆరోపణలున్నాయి. రైతులు పండించిన పంటలకు తాము చెప్పిన రేటుకి అమ్మాలని ఒప్పందం కుదుర్చుకొని, వడ్డీకి డబ్బులు ఇవ్వడం ఆనవాయితీగా మారగా, నిబంధనలను తుంగలో తొక్కి ఎలాంటి అనుమతులు లేకుండా మార్వాడీ వడ్డీ వ్యాపారులు నిర్వహిస్తున్న వ్యాపారానికి సంబంధిత అధికారులు కొమ్ముకాస్తూ మామూలుగానే తీసుకుంటున్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయి. రైతులు తమ పంటను నష్టానికి అమ్ముకొని డబ్బులు చెల్లించి మా బంగారాన్ని మాకు ఇవ్వాలని కోరినా వడ్డీ వ్యాపారులు రోజులు గడిపేస్తూ అమాయక రైతులపై మరింతగా భారం మోపుతారని, ఇట్టి మార్వాడీ వడ్డీ వ్యాపారులు అధికారంలో నాయకులకు తొత్తులుగా వ్యవహరిస్తూనే నాయకులు సైతం వారి ఆగడాలకు అండగా నిలుస్తూ రైతులను నట్టేట ముంచుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.



ఇటీవలే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెండవ బ్రాంచ్ లో జరిగిన బంగారం స్కామ్ లో మాయమైన కొంత బంగారం కూడా ఈ బడా వ్యాపారస్తుల వద్ద తాకట్టులో ఉన్నట్లు స్థానికంగా గుసగుసలు వినిపిస్తుండగా, పోలీసులు ఈ వ్యాపారస్తులపై నిఘా పెట్టి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో జరిగిన బంగారం చోరీలో కూడా వీరి హస్తము ఉన్నదా లేదా అని అన్ని కోణాలలో దర్యాప్తు చేసి ప్రజలకు సమాధానం చెప్పాల్సి ఉందని పట్టణ ప్రజలు ఖాతాదారులు డిమాండ్ చేస్తున్నారు. పట్టణంలోని గాంధీచౌక్ ప్రాంతంలో గల ఇద్దరు బడా వ్యాపారస్తుల వద్ద కిలోల కొద్దీ తాకట్టులో బంగారం ఉన్నదని, నిబంధనలకు విరుద్ధంగా వడ్డీ వ్యాపారం నిర్వహిస్తున్న బడా వ్యాపారులు రైతుల దగ్గర నుండి తీసుకున్న బంగారాన్ని తిరిగి ఇవ్వకుండా మోసం చేసే అవకాశం ఉన్నందున మరో తప్పిదం జరగకుండా ముందు జాగ్రత్తతో ఈ బడా మార్వాడీ వడ్డీ వ్యాపారుల వ్యాపారాలను కట్టుదిట్టం చేసి, రైతులను ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

### వడ్డీ వ్యాపారులపై చర్యలు చేపట్టాలి..

- బడికెల మధునయ్య, సిపిఐ జిల్లా కమిటీ సభ్యుడు




నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న వడ్డీ వ్యాపారుల పట్ల అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం సబబు కాదు. వారి చెరలో పడి అమాయక ప్రజలు ఆగమవుతున్నారు. బంగారం భూములను తాకట్టు పెట్టుకుని ప్రజల వద్ద అధిక వడ్డీలు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వ బ్యాంకుల్లో తాకట్టు పెట్టిన బంగారానికి రక్షణ కరువైంది. అలాంటిది ఇలాంటి మార్వాడి వడ్డీ వ్యాపారుల వద్ద రైతులు తాకట్టు పెట్టిన బంగారానికి రక్షణ ఉంటుందా అనే అనుమానాలు ఉన్నాయి. అధికారులు అలాంటి వడ్డీ వ్యాపారుల ఇళ్లలో సోదాలు నిర్వహిస్తే భారీ అక్రమాలు వెలుగు చూసే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికైనా అక్రమంగా వడ్డీ వ్యాపారం నిర్వహిస్తున్న వడ్డీ వ్యాపారులపై చర్యలు తీసుకొని అధికారులు ప్రజలను వారి నుండి కాపాడాలి.

# డీఎస్పీ రామానుజం పదోన్నతికి జర్నలిస్టుల ఘన సన్మానం



కాగజ్‌నగర్ రూరల్: సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి)

అదనపు ఎస్పీగా పదోన్నతి పొందిన కాగజ్‌నగర్ డీఎస్పీ బి.రామానుజంను పాత్రికేయులు ఘనంగా సన్మానించారు. సోమవారం రాత్రి కాగజ్‌నగర్ ప్రెస్ క్లబ్ (రిజిస్టర్డ్), వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) కొమురం భీం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ఈ సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రతన్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఈర్ల సతీష్, టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు వొడ్నాల వెంకన్న, ప్రధాన కార్యదర్శి వంగరి ప్రవీణ్‌తో పాటు పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు. డీఎస్పీకి పూలమాల వేసి, శాలువాతో కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ రామానుజం మాట్లాడుతూ, పాత్రికేయులు సమాజానికి అద్దంలాంటి వారు, ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చే వారని అన్నారు. చట్టవ్యవస్థ బలోపేతానికి జర్నలిస్టుల సహకారం ఎంతో అవసరమని, ఎల్లప్పుడూ పాజిటివ్ జర్నలిజం ద్వారా సమాజాన్ని ముందుకు నడిపించాలని సూచించారు.

# కాసిపేట 1 గనికి ఫస్ట్ ఎయిడ్ లో మొదటి బహుమతి

కాసిపేట సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి)

రక్షణ వారోత్సవాల సందర్భంగా కాసిపేట ఒకటవ గనికి ఫస్ట్ ఎయిడ్ లో మొదటి బహుమతి వరించింది ఆదివారం మంచిర్యాల లోని ఎం ఎన్ గార్డెన్ లో 55 వ యాన్యువల్ సేఫ్టీ ఫుట్ నైట్ ప్రైస్ డిస్ట్రిబ్యూషన్ జరగగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్ బలరాం సి%డి% యం డి చైర్మన్ డైరెక్టర్ డీజీఎంఎస్ గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షులు కామ్రేడ్ వాసిరెడ్డి సీతారామయ్య కొరిమి రాజ్ కుమార్ పాల్గొన్నారు. వారి చేతుల మీదుగా కాసిపేట ఒకటో గానికి ఫస్ట్ ఎయిడ్ ఫస్ట్ ప్రైస్ సీల్డ్ ప్రశంస పత్రం అందజేశారు ఈ సందర్భంగా కాసిపేట గని పై గని మేనేజర్ డి సతీష్ గుర్తింపు సంఘం నాయకులు దాగం మల్లేష్ సేఫ్టీ ఆఫీసర్ నిఖిల్ అయ్యర్ డిప్యూటీ మేనేజర్ వెంకటేశ్వర్లు పిట్ కార్యదర్శి మీను లక్ష్మీనారాయణ సేఫ్టీ కమిటీ మెంబర్స్ వర్క్ ఇన్స్పెక్టర్ కార్మికుల సమక్షంలో



సోమవారం గేట్ మీటింగ్ ఏర్పాటుచేసి కార్మికుల కు తెలియజేయడం జరిగింది కాసిపేట 1 గనికి మొదటి బహుమతి రావడంపై గని మేనేజర్ యూనియన్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఆఫీసర్ వర్క్ ఇన్స్పెక్టర్ రంజిత్ కుమార్ సర్వే ఆఫీసర్ ప్రభాకర్ వి రాజేందర్ బన్న లక్ష్మణ్ దాస్ అశోక్ పళ్లెం శ్రీనివాస్ కార్మికులు పాల్గొన్నారు

# ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం జరుపుకోవాలి... సి.ఐ రమణమూర్తి



జన్నారం,సెప్టెంబర్1(ప్రజాజ్యోతి)

ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం జరుపుకోవాలని లక్షెటిపేట సిఐ రమణమూర్తి తెలిపారు.గణేష్ నవరాత్రి ఉత్సవాలో భాగంగా సోమవారం రాత్రి జన్నారం మండలంలోని పలు గణేష్ మండపాలను సందర్శించి నిర్వాహకులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి గొడవలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం జరుపుకోవాలని,గణేష్ నిమజ్జనం రోజు పోలీస్ బందోబస్తు ఉంటుందని అన్నారు.మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కమిటీ వారు చూసుకోవాలని,ప్రతి రోజు రాత్రి మండపం వద్ద తప్పకుండా నిర్వాహకులు ఉండాలని తెలిపారు.

# మోదీ-పుతిన్ భేటీకి ముందు భారత్‌పై అమెరికా ప్రశంసలు... వ్యూహాత్మక ఎత్తుగడా?

ఎస్‌సీవో సదస్సులో మోదీ-పుతిన్ కీలక భేటీ

సమావేశానికి ముందు స్వరం మార్చిన అమెరికా

భారత్-అమెరికా బంధంపై విదేశాంగ మంత్రి రూబియో ప్రశంసలు

కొన్ని గంటల ముందే భారత్‌పై ట్రంప్ సలహాదారు విమర్శలు

రూబియో ప్రశంసలు నష్ట నివారణ చర్యల్లో భాగమేనంటున్న విశ్లేషకులు

హైదరాబాద్

షాంఘై సహకార సదస్సు (ఎస్‌సీవో) వేదికగా ఆసక్తికర రాజకీయ పరిణామం చోటుచేసుకుంది. భారత ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ల ద్వైపాక్షిక సమావేశానికి కొద్ది నిమిషాల ముందు, భారత్ పట్ల అమెరికా తన వైఖరిని మార్చుకుంది. ఇప్పటివరకు భారత్‌పై విమర్శలు గుప్పించిన ట్రంప్ యంత్రాంగం నుంచి అనూహ్యంగా ప్రశంసలు వెల్లువెత్తడం అంతర్జాతీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో, భారత్‌తో తమ బంధం అత్యంత పటిష్టంగా ఉందని సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య వ్యాపారం, రక్షణ, సృజనాత్మకత వంటి అనేక రంగాల్లో సహకారం అద్భుతంగా ముందుకు సాగుతోందని ఆయన కొనియాడారు. "21వ శతాబ్దంలో భారత్-అమెరికా సంబంధాలు సరికొత్త శిఖరాలను అధిరోహి స్తున్నాయి. ఇరు దేశాల ప్రజల మధ్య ఉన్న స్నేహమే మా బంధానికి పునాది" అని రూబియో తన పోస్టులో వివరించారు. అయితే, రూబియో ఈ ప్రశంసలు గుప్పించడానికి కొన్ని గంటల ముందే ట్రంప్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో నుంచి భారత్‌పై తీవ్రమైన ఆరోపణలు రావడం గమనార్హం.

# 'జాగిలం హంటర్ ' గురించి అవగాహన



కాసిపేట సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి)

అటవి లో అక్రమంగా చెట్లను నరకడం, వన్యప్రాణుల వేటగాళ్లను ఇట్టే పట్టుకునే బెల్జియం సంతతి డాగ్ జాగిలం హంటర్ గురించి గ్రామస్థులకు అటవి శాఖాధికారులు అవగాహన కల్పించారు. చెమట వాసనతో దొంగలను, వేటగాళ్లను పట్టేసే జాగిలమే హంటర్ అని డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ప్రవీణ్ నాయక్ పేర్కొన్నారు సోమవారం కాసిపేట మండలం ముత్యంపల్లి, ధర్మారావుపేట ఫారెస్ట్ సెక్షన్‌లోని బుగ్గగూడ, చింతగూడ, వెంకటాపూర్ గ్రామాల లో అటవీ శాఖ ఆధ్వర్యంలో డాగ్ స్క్వాడ్ సిబ్బంది బెల్జియం సంతతి జాగిలం హంటర్ గురించి, జాగిలం చేసే పనుల గురించి వివరించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ ఇటీవల జన్నారం డివిజన్‌లో ఒకరు అక్రమంగా చెట్టు నరకడం చూసిన సిబ్బంది పట్టుకునే ప్రయత్నంలో అతడు పారిపోయాడని తెలిపారుఈ జాగిలాన్ని చెట్లు నరికిన ప్రదేశానికి తీసుకువెళ్లగా అక్కడ చెమట వాసన పసిగట్టి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆ వ్యక్తి ఇంటికి తీసుకువెళ్లి నిందితుడిని పట్టించిందన్నారు. ఎవరూ కూడా చెట్లను నరకడం, వన్య ప్రాణులను వేటాడరాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డాగ్ స్క్వాడ్ సిబ్బంది అనిల్ కుమార్, సెక్షన్ ఆఫీసర్ సత్యనారాయణ, బీట్ ఆఫీసర్ శ్రీధర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణ సహాయ చర్యలు చేపట్టాలి ..రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి.

## భారీ వర్షాలు, వరదల వలన జరిగిన ప్రాణ-ఆస్తి నష్టాలను అంచనా వేసి తక్షణం నివేదికలు సమర్పించాలి

## రహదారులు, చెరువులు, వంతెనలకు జరిగిన నష్టాలను విభాగాలవారీగా ఖచ్చితంగా లెక్కించి సమర్పించాలి

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 1 ,( ప్రజాజ్యోతి ).

రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదల వలన జరిగిన ప్రాణ-ఆస్తి నష్టాలను క్షేత్రస్థాయిలో సమగ్రంగా అంచనా వేసి తక్షణం నివేదికలు సమర్పించాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం హైదరాబాద్ సచివాలయం నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం వరద నష్టం పై సమీక్షించారు.ఈ సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. జిల్లాల కలెక్టర్లతో నేరుగా మాట్లాడిన ముఖ్యమంత్రి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణ సహాయ చర్యలు చేపట్టాలని, పంట నష్టం, ఇళ్ల దెబ్బతినడం, రహదారులు, చెరువులు, వంతెనలకు జరిగిన నష్టాలను విభాగాలవారీగా ఖచ్చితంగా లెక్కించి సమర్పించాలని ఆదేశించారు.

**ఈ వీడియో కాన్ఫరెన్స్ కలెక్టర్ అభిలాష అభినవ్ తో పాటు ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. జిల్లాలో భారీ వర్షాల వలన జరిగిన ఆస్తి,**

## ప్రాణ నష్టాలను క్షేత్రస్థాయిలో సర్వే చేసి, అంచనా నివేదికలను సిద్ధం చేయాలి

## కలెక్టర్ అభిలాష అభినవ్.

రాష్ట్ర ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టరేట్ నుండి




జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వానాకాలం జిల్లాలో భారీ వర్షాల వలన జరిగిన ఆస్తి, ప్రాణ నష్టాలను క్షేత్రస్థాయిలో సర్వే చేసి, అంచనా నివేదికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. రెవెన్యూ, విద్య, వైద్య, వ్యవసాయ, పశు సంవర్ధక, పంచాయతీ రాజ్, ఆర్ %డ% బి, ఆర్డబ్ల్యుఎస్, మత్స్య, విద్యుత్ తదితర శాఖల అధికారులందరూ ఎస్‌డిఆర్‌ఎఫ్ నిబంధనలకు అనుగుణంగా రేపటిలోగా రిపోర్టులు సమర్పించాలని సూచించారు. వరదల వల్ల నిరాశ్రయులైన కుటుంబాల కోసం తాత్కాలిక శిబిరాలను ఏర్పాటు చేసి, అక్కడ అవసరమైన ఆహారం, తాగునీరు, వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా నదులు, వాగుల వద్దకు వెళ్లకుండా గ్రామస్థాయిలో అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇప్పటికే జిల్లాలో ఇప్పటివరకు దెబ్బతిన్న రహదారులు, వంతెనలు, భవనాలు రిపోర్టులను అధికారులు కలెక్టర్‌కు నివేదించారు. అలాగే పంటలు మునిగిన ప్రాంతాలను త్వరితగతిన సర్వే చేసి, రైతులకు అందే సహాయానికి సంబంధించి అంచనాలను సమర్పించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

